


# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL | ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి | గురువారం 01-06-2023 | సంపుటి: 04 | సంచిక: 240 | పేజీలు: 8 | వెల: రూ 3-00

# పేదలను మోసగించడమే కాంగ్రెస్ వ్యూహం: ప్రధాని మోదీ

జైపూర్: పేదరిక నిర్మూలన నినాదం దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ చెబుతోన్న అతిపెద్ద అబద్ధమని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. భాజపా కేంద్రంలో అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆ పార్టీ నెలరోజుల పాటు భారీ ప్రచార కార్యక్రమాలను నిర్వహించనుంది. ఇందులో భాగంగా రాజస్థాన్‌లోని అజ్‌మేర్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై ఆయన విమర్శలు చేశారు. నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేసిందని అన్నారు.''దేశంలో పేదరిక నిర్మూలన చేస్తామని కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ల



నుంచి హామీలు ఇస్తోంది. అలా చెబుతూ పేదలను ప్రతిసారీ మోసం చేస్తోంది. నిజానికి పేదలకు ద్రోహం చేయాలనేది కాంగ్రెస్ వ్యూహం. పేదరికం పేరుతో ప్రజలను తప్పు దోవ పట్టించింది. రాజస్థాన్ సహా దేశంలోని ఎంతో మంది ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు నమ్మి ఇబ్బందులకు గురయ్యారు. 2014 ముందు కాంగ్రెస్ పెంచి పోషించిన అవినీతి వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేపట్టారు'' అని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రిమోట్ కంట్రోల్ పాలనతో దేశంలోని ఎన్నో నగరాల్లో ఉగ్రదాడులు జరిగాయని ప్రధాని ఆరోపించారు.''దేశంలో అభివృద్ధి పనులకు మోదీ ప్రభుత్వానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయని చాల మంది అడుగుతున్నారు. భాజపా పాలనలో దేశంలో అభివృద్ధి పనులకు నిధుల కొరత అనేది ఉండదు. కాంగ్రెస్ పార్టీ అవినీతి వ్యవస్థతో దేశాభివృద్ధిని అడ్డుకుంది. కానీ, భాజపా ప్రభుత్వం తన 9 ఏళ్ల పాలనలో ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో సుపరిపాలనను అందిస్తూ.. పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. కేంద్రంలో భాజపా పాలనతో ప్రపంచం మొత్తం భారత్ గురించి మాట్లాడుకుంటోంది. త్వరలోనే భారత్‌లో పేదరికం అంతమవుతుందని నిపుణులు చెబుతున్నారు'' అని ప్రధాని మోదీ అన్నారు. 2023 ఏడాది చివర్లో రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ సభ ఎన్నికల ప్రచారానికి నాందిగా భాజపా శ్రేణులు భావిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకోగా, అశోక్ గెహ్లోత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ దఫా ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని భాజపా వ్యూహాలు రచిస్తోంది.

# సీడ్స్ దుకాణాల పై విజిలెన్స్ అధికారుల దాడులు



నంద్యాల మా ప్రతినిధి మే 31 :- నంద్యాల పట్టణంలో బుధవారం నాడు విజిలెన్స్ అధికారులు సీడ్స్ దుకాణాలపై అకస్మిక తనిఖీలు నిర్వహించారు. వెంకటేశ్వర సీడ్స్. శ్రీ చక్ర సీడ్స్. షాపుల యందు తనిఖీలు నిర్వహించి పలు రికార్డులను పరిశీలించారు . సీడ్స్ విత్తనాలు మిరప. మొక్క జొన్న. కందులు. మొదలగునవి ఎమ్ ఆర్ ప్ ధరలు కంటే ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఈ దాడుల లో విజిలెన్స్ సీఐ. పి.. కేశవ రెడ్డి. సిద్దయ్య. నంద్యాల మండల అగ్రికల్చర్ ఎఓ స్వప్నికా రెడ్డి. వారి సిబ్బంది పాల్గొన్నారు.

# పొగాకు వద్దు పౌష్టికాహారమే ముద్దు



నంద్యాల మా ప్రతినిధి మే 31 విభారె న్యూస్ :- బుధవారం నాడు మున్సిపల్ కార్యాలయం లో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ . శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పొగాకు తీసుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాధి వస్తుందని తెలిపారు. ధూమపానం వల్ల జీవితం బలి అవుతుందని అన్నారు. పొగాకు వాడకం ప్రమాదాల గురించి హెచ్చరించారు.

# చంద్రమౌళీశ్వర స్వామికి శారద మఠాధీశ్వరుల పూజలు

ఆళ్లగడ్డ విభారె న్యూస్ : గాయత్రి మాత ఆలయ ఆవరణంలో వున్న శ్రీ చంద్రమౌళీశ్వర స్వామికి శ్రీ శృంగేరి శివగంగ శారద మఠాధిస్వరులు శ్రీ శ్రీ పురుషోత్తమ భారతి మహా స్వాముల వారు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన రాకను పురస్కరించుకొని ఆలయ అర్చకులు బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ గాయత్రి మాత అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం గాయత్రి మాత ఆలయ సభ మండపం నందు అనుగ్రహ భాషణం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.




# ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన వైసీపీ ప్రభుత్వం పరిపాలన

**ఇప్పటిదాకా ఎక్కడ చూసిన విధ్వంసమే**

**ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య, కూలాల మధ్య విద్వేషాలు**

**బూటక సంక్షేమాన్ని అందిస్తున్నారన్న వైసీపీ**

**గత పథకాలకే మసిపూసి, పేర్లు మార్చి ప్రచారం**

**సీఎం జగన్ నాలుగేళ్ల పాలనపై టీడీపీ ఛార్జిషీట్ విడుదల**



అమరావతి,మే31 : వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ వినూత్న నిరసనలకు దిగింది. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్..రాష్ట్రాన్ని, ప్రజలను ఏ విధంగా మోసం చేశారో తెలియజేస్తూ పలు అంశాలను వివరిస్తూ ఛార్జిషీట్‌ను విడుదల చేశారు టీడీపీ నేతలు. నాలుగేళ్ల క్రితం ప్రజా వేదిక కూల్చివేతతో వైసీపీ ప్రభుత్వం పరిపాలన మొదలైందన్నారు టీడీపీ నేత నక్కా ఆనంద్ బాబు. అప్పటినుంచి ఇప్పటిదాకా ఎక్కడ చూసిన విధ్వంసమే.. ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య, కూలాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. సంక్షేమ పాలన అందిస్తామని చెప్పి బూటక సంక్షేమాన్ని అందిస్తున్నారన్నారు. గతంలోని పథకాలకే మసిపూసి పేర్లు మార్చి ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. సీఎం జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య. వైసీపీ నాలుగేళ్ల పాలనలో అన్నీ నేరాలే, ఘోరాలే అని దుయ్యబట్టారు. ఈ నాలుగేళ్లలో ప్రజలకు ఏం మేలు చేశారో.. చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేనటువంటి ఆస్తులు ఏపీ సీఎం జగన్‌కు ఉన్నాయన్నారు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమ. అత్యంత ధనిక సీఎంగా జగన్ రెడ్డి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారన్నారు.

# త్వరలో గ్రూప్ -1, గ్రూప్-2 నోటిఫికేషన్లు: గౌతమ్ సవాంగ్

విజయవాడ: త్వరలోనే గ్రూప్-1, గ్రూప్-2 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ తెలిపారు. విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడారు. గతేడాది సెప్టెంబర్‌లో విడుదలైన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు సంబంధించిన మెయిన్స్ పరీక్షలను జూన్ 3 నుంచి 10 వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు సవాంగ్ తెలిపారు. ఈ ఏడాది జనవరి 8న ప్రిలిమ్స్ పరీక్షలు నిర్వహించామని సవాంగ్ చెప్పారు. పరీక్షలు జరిగిన 19 రోజుల్లోనే ఫలితాలు ప్రకటించామని.. 6,455 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారన్నారు. జూన్ 3 నుంచి మెయిన్స్ పరీక్షలను 10 జిల్లాల్లోని 11 కేంద్రాల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ఉదయం 8.30 గంటల నుంచి 9.30 వరకు పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. కేవలం 15 నిమిషాలు మాత్రమే గ్రేస్ పిరియడ్ ఉంటుందని.. ఆ సమయం దాటితే లోనికి అనుమతించబోమని స్పష్టం చేశారు. జులైలో మెయిన్స్ ఫలితాలు వెల్లడించి ఆగస్టు చివరి నాటికి గ్రూప్-1 ఇంటర్వ్యూలు పూర్తిచేస్తామని గౌతమ్ సవాంగ్ తెలిపారు.



# తెలంగాణలో బీజేపీ బలపడుతోంది

**లక్షలాది మంది పార్టీలో చేరుతున్నారు**

**పార్టీనుండి వెళ్లిపోతారని తప్పుడు ప్రచారం**

**ఇది బీఆర్ఎస్, కాంగ్రెస్ ల కుట్ర మాత్రమే**

**కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్,మే31: తెలంగాణలో బీజేపీ బలపడుతోందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. లక్షలాది మంది యువత బీజేపీలో చేరుతోందని చెప్పారు. బీజేపీలో చేరిన వారు మళ్లీ వెళ్లిపోతారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇది బీఆర్ఎస్, కాంగ్రెస్ ల కుట్ర అన్నారు. బీజేపీలో చేరిన వాళ్లు ఎవరూ బయటకి వెళ్లరని కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు. అంతేకాదు కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ డీలా పడింది అనడంలో వాస్తవం లేదన్నారు. బీజేపీ నిరాశ నిస్పృహలో లేదని స్పష్టం చేశారు. ”పార్లమెంట్ స్థానాల పెంపు ఎప్పుడు జరుగుతుందో చెప్పలేము. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పార్లమెంట్ కట్టాం. లోక్ సభ స్థానాల పెంపు రాజ్యాంగపరమైన ప్రక్రియ. చట్టం ప్రకారం, రాజ్యాంగం ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. ప్రధాని మోదీ చేసేదేమీ లేదు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం ప్రాధాన్యత ఇస్తోంది. కేంద్ర ప్రభుత్వం జాతీయ భావజాలం గల ప్రభుత్వం.



సౌత్ -నార్త్ ముడి పెట్టొద్దు. దక్షిణాది రాష్ట్రాల నుంచి కూడా ప్రధానులు, రాష్ట్రపతులు అయ్యారు. బీజేపీలో చేరిన వారు ఎవరూ బయటికి వెళ్ళరు. బీజేపీలో చేరిన వాళు మళ్లీ వెళ్లిపోతారని తప్పుడు ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి కుట్రలు చేస్తున్నాయి. తెలంగాణలో బీజేపీ మరింత బలపడుతోంది. రాష్ట్రంలో లక్షలాది మంది యువత బీజేపీలో చేరుతోంది. నాయకులు చేరితేనే ప్రభుత్వాలు ఏర్పడవు. ప్రజలు మార్పు కోరుకుంటే ప్రభుత్వాలు ఏర్పడతాయి. ప్రస్తుతం ఇతర పార్టీల నుంచి చేరిన వారు పార్టీలోనే ఉంటారు.

# ఆంధ్రప్రదేశ్‌లో మొరాయించిన సర్వర్లు

**రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయినరిజిస్ట్రేషన్లు**

**రెండు రోజులుగా ల్యాండ్ రిజిస్ట్రేషన్లకు తీవ్ర అంతరాయం**

**మ్యానువల్‌గా రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం నిర్ణయం**

అమరావతి,మే31: ఆంధ్రప్రదేశ్‌లో గత రెండు రోజులుగా సర్వర్లు మొరాయించాయి.. పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ల కోసం తరలిరావడంతో.. సర్వర్లు బిజీగా మారి మొరాయించినట్టు చెబుతున్నారు.. ఈ ఎఫెక్ట్‌తో రెండు రోజులుగా ల్యాండ్ రిజిస్ట్రేషన్లకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగబోతున్నాయి.. దీంతో, రిజిస్ట్రేషన్ ఆఫీసుల దగ్గర రద్దీ పెరుగుతోంది.. ఇదే, సమయంలో, సర్వర్లు మొరాయించడంతో రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఆఫీసుల దగ్గర ప్రజలు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది.. దీంతో.. ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రోజు నుంచి మ్యానువల్‌గా రిజిస్ట్రేషన్లు చేయాలని పేర్కొంది.. రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం.. సర్వర్లలో సాంకేతిక సమస్య పరిష్కారం కాకపోవడంతో మ్యానువల్‌గానే రిజిస్ట్రేషన్లు చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వెళ్లాయి. అయితే, జూన్ 1వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చార్జీలు పెరగనున్న నేపథ్యంలో.. ఉద్దేశ్యపూర్వకంగానే రిజిస్ట్రేషన్లు చేయడం లేదనే ఆరోపణలు చేస్తున్నారు సాధారణ ప్రజలు.. గంటల తరబడి రిజిస్ట్రేషన్ ఆఫీసుల దగ్గర పడిగాపులు కాయాల్సి వచ్చిందని.. అయినా.. రిజిస్ట్రేషన్లు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇలా ఇష్టానుసారంగా ఛార్జీలు పెంచుతూ ప్రజలపై భారం మోపడం సరికాదని అంటున్నారు. రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచొద్దని, నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.. కాగా, జూన్ 1వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# సంపాదకీయం

గురువారం 01-06-2023

## ఇప్పుడంతా తెలంగాణ మోడల్

తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత దశాబ్ద కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశాయనే చెప్పాలి. అనేక సమస్యలకు పరిస్కారం చూపారు. అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. 9ఏళ్లు పూర్తయి దశాబ్దంలోకి వెళుతున్న తరుణంలో అనేకానేక కార్యక్రమాలు, వాటి ఫలితాలు మన కళ్లముందున్నాయి. ప్రధానంగా సాగునీటి రంగంలోనూ, విద్యుత్ రంగంలోనూ కీలక నిర్ణయాలు తీసుకోవడంతో మంచి ఫలితాలు వచ్చాయి. అనేక సమస్యలు వెన్నాడుతున్నా.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డ తరవాత ప్రధాన సమస్యలకైనా పరిష్కారం దక్కింది. ఇంకా అనేక సమస్యలు ఉన్నాయి. అయితే ఆర్థిక పర మైన నిర్ణయాల్లో విచ్చలవిడి కారణంగా రాష్ట్రంలో మరిన్ని సమస్యలకు కారణమవు తోంది. ఈ సమస్యలపై కెసిఆర్ దృష్టి సారించాల్సి అవసరం ఉంది. ఇక రైతు రుణమాఫీ అన్నది కూడా నిరంతరాయంగా కొనసా గించడం సరికాదు. రైతులకు కావాల్సింది మాఫీలు కాదు..పంటలు పండగానే కొనుగోలుచేసి వారు రోడ్డెక్క కుండా చేయగలగాలి. విత్తనాలు, ఎరువుల అందుబాటులో ఉంచాలి. ఏ పొలంలో ఏ పంట వేయాన్నది క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల ద్వారా చెప్పించాలి. అదేపనిగా వరి వేయడం కాకుండా డిమాండ్ ఉన్న పంటలను పండించేలా..వాటిని కొనుగోలు చేస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలి. మార్కెట్ యార్డులు, రైతు సంఘాలను బలోపేతం చేయాలి. రైతుబంధు సమితి నేతలు ఏనాడూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతుల సమస్యలపై ఆరా తీయడం లేదు. ఉత్సవ విగ్రహం లాంటి నేతలను పక్కన పెట్టాలి. అలాగే ఉచిత విద్యుత్‌పైనా నియంత్రణ ఉండాలి. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగాన్ని అంచనా వేయాలి. అలాగే వ్యవసాయానికి నిజంగానే ఎంత కరెంట్ అవసరమో అంతే ఉచితంగా ఇవ్వాలి. దుబారాకు కళ్లెం వేయకపోతే దాని ప్రభావం కూడా తీవ్రంగా ఉంటుంది. జూన్ 2న అవతరణ దినోత్సవాలు జరుపు కుంటున్న వేళ కఠిన నిర్ణయాలతో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ముందదుకు సాగాలి. వివిధ రంగాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు పడ్డాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను ప్రజలు గమనిస్తున్నారు. ఈ పనులన్నీ వారు కోరుకుంటున్నవే. కెసిఆర్ పై ప్రజలు విశ్వాసాన్ని ఉంచి నందుకు అందుకు తగ్గట్లుగా హామీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. తెలంగాణ కోటి రతనాల వీణగా భాసిల్లా లంటే అందుకు కావలసిన సంకల్పబలాన్న కెసిఆర్ సమృద్ధిగా సమకూర్చు కున్నారు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణలో గతంలో మునుపెన్నడూ జరగని పనులు జరిగాయని చెప్పుకోవాలి. ఇంటింటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందజేసే మిషన్ భగీరథ, చెరువులను పునరుద్ధరించి వాటిలో పుష్కలంగా నీళ్లు ఉండేటట్టు చూసే మిషన్ కాకతీయ, రెండు పడక గదుల ఇళ్లు, 36లక్షల మందికి ఆసరా పథకం కింద పెన్షన్లు అందజేత వంటి వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థంగా చేపట్టింది. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటివి కూడా ఎన్నో ఉన్నాయి. అన్నింటికి మించి హరితహారం కార్యక్రమం తెలంగాణకు పెద్ద అసెట్ కానుంది. ఇది పక్కాగా అమలయితే పచ్చదనం వెల్లివిరుస్తుంది. ఉచిత విద్యుత్ పథకం మంచిదే అయినా సమీక్షించుకుని పక్కాగా అమలు చేయాల్సి ఉంది. ఎపిలో శ్రీకాకుళం జిల్లాలో మీటర్లు పెట్టడం మంచిపరిణామం. దీంతో 30శాతం విద్యుత్ ఆదా అయ్యింది. ఈ విషయాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వయంగా ప్రకటించారు. ఈ తరహా విధానం అమలు చేయడంతో మంచి ఫలితాలు రాబట్టారు. మరిన్నిజిల్లాల్లో మీటర్లు పెట్టడం కోసం ప్రయత్నాలు సాగుతున్నాయి. ఉచిత విద్యుత్‌కు విఘాతం కలిగించకుండా మీటర్లు పెట్టి లెక్కించుకోవడం అన్నది అకౌంట బులిటీని తెలియచేస్తుంది. ఇదే తరహాలో తెలంగాణలో మీటర్లు పెట్టి ఏ రైతులకు ఎంత పొలం ఉంది.. వారు ఏ పంటలు వేస్తున్నారో లెక్క తీయాలి. ఏపంటకు ఎంత విద్యుత్ అసవరమో అన్నది గుణించాలి. అన్నింటికి మించి పాతబస్తీలో అక్రంగా వాడుతున్న కరెంట్‌పై కన్నేయాలి. దీనిని అరికట్టకుంటే బిల్లులు కట్టేవారిపైనే భారం పడుతోంది. ఇదే సందర్భంలో ఖజనాకు భారంగాను, ప్రజలకు భారంగానూ మారుతున్న పథకాలను సమీక్షించు కోవడంలో తప్పులేదు. విద్యుత్ వాడకంపై నియంత్రణ లేకుంటే ఉచిత పథకాలు మెడకు చుట్టుకుంటాయి. ఇదే సందర్భంలో దుబారాను అరికట్టకపోతే మరింత భారం తప్పదు. ఇది ఉ భయ తెలుగు రాష్ట్రాలకు వర్తిస్తుంది. ఇప్పటికే జీతాలకు, పెన్షన్లకు కష్టంగా మారింది. ఈ క్రమంలో పథకాలను సమీక్షించుకుని కఠిన నిర్ణయాలతో ముందుకు సాగాలి. ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు చారిత్రక ఘట్టంగా పేర్కొనాలి. స్వాతంత్ర్య వచ్చాక ఇంతటి కీలక నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు లేవు. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాలో చేశారు. దేశంలో ఇంతటి అరుదైన నిర్ణయం తెలంగాణలో మాత్రమే జరిగింది. ఆశలను కల్పించ డం వేరు.. వాటిని సాకారం చేయడం వేరు. తెలంగాణ కలను సాకారం చేసిన వ్యక్తిగా ధీరోదాత్త నాయకుడి గా కెసిఆర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఒక్కో హామీని సాకారం చేసే దిశగా సిఎం కెసిఆర్ అడుగులు వేస్తున్నారు. ప్రజలు భాగస్వాములైతే తెలంగాణ పురోభివృద్ధి లో కీలకం కానుంది. ఇక మరో విశేషమేమంటే సమైక్య రాష్ట్రం అవసరాలకు అనుగుణంగా రూపొందించిన అనేక పథకాలను, చట్టలాను మార్పు చేసుకుంటే తెలంగాణ అస్తిత్వానికి అనుగుణంగా సాగడం అన్నది కెసిఆర్ తీసుకున్న అతిపెద్ద నిర్ణయంగా చెప్పుకోవాలి.ఇకపోతే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కూడా తెలంగాణ ఓ వెలుగు వెలుగుతోంది. దేశానికి ఈ పథకం ఆదర్శం కాబోతున్నది. పేదలు కూడా గౌరవంగా బతికేలా చేస్తున్న ఈ పథకం అందరి ప్రయోజనాలు నెరవేర్చ గలగాలి. రెండు పడకగదుల ఇళ్లు ఇపుడు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. తమకూ అటువంటి ఇళ్లు రాబోతున్నయన్న ఆనందంలో ఉన్నారు. అధికారులు, ఇదే సందర్భంలో గత ఎనిమిదేళ్లలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకునే తరుణం ఇది. అనేక పథకాలు గుదిబండగా ఉన్నాయి. ఆర్థికంగా దెబ్బ తీస్తున్న పథకాలను సమీక్షించు కోవాలి.

## గ్రామీణ ప్రజలకు సురక్షిత మంచినీటిని సరఫరా చేయండి

--పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి



నంద్యాల మా ప్రతినిధి మే 31 విభారె న్యూస్ :-గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, ఉపాధి హామీ తదితర పనుల ప్రగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, డిపిఓ శ్రీనివాసులు తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సురక్షితమైన మంచినీటి సరఫరాతో పాటు మరమ్మతులకు గురైన బోర్లకు వెంటనే రిపేర్లు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. మరమ్మతులకు గురైన సమగ్ర రక్షిత త్రాగునీటి పథకాలు, పైపులైన్ల మరమ్మతులు చేయించాలన్నారు. నీరు కలుషితమై సీజన్ వ్యాధులు ప్రబలకుండా క్లోరినేట్ చేసిన నీటినే సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జల జీవన్ మిషన్ కింద ప్రారంభించిన ఇంటింటి కుళాయి కనెక్షన్ పనులు వారం వారం ప్రగతి కనపడాలన్నారు. ఇంకా ప్రారంభించని పనులను వెంటనే ప్రారంభించేందుకు సంబంధిత కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న కాలనీల్లో ఇంటింటికి కొళాయి కనెక్షన్ నిమిత్తం టెండర్లను పిలిచి పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్లో ఉన్న 116 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ల నిర్మాణాలకు సంబంధించి మండల, సబ్ డివిజన్ల వారీగా లక్ష్యాలు కేటాయించి నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మరమ్మతులకు గురైన 536 సోక్ పిట్లను మూడు రోజుల్లో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఉపాధి హామీ పథకం కింద రోజువారి లేబర్ రిపోర్టింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ఏప్రిల్, మే మాసాలకు సంబంధించి 32 లక్షల గాను పెండింగులో వున్న 77 వేల పని దినాలు గురువారం లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సన్న, చిన్నకారు రైతులకు 5 వేల హెక్టార్లలో వివిధ రకాల పండ్ల ఉత్పత్తులకు ఉపాధి హామీ కింద చేపట్టాలన్నారు. అమృత సరోవర్ కింద చెరువుల పునరుద్ధరణ పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఎంపీడీవో, ఎపీడీలను కలెక్టర్ ఆదేశించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కింద పెండింగ్ లో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల యూనిట్ల పనులు వేగవంతం చేసి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య చర్యలు ముమ్మరం చేయడంతో పాటు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాధాన్యత భవనాల నిర్మాణాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎపిడిలు, ఈవోఆర్డీలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూమా అఖిలప్రియ నిరాదార ఆరోపణలు చేయడం ఆవేదన కలిగించింది..--. ఏవి సుబ్బారెడ్డి



నంద్యాల మా ప్రతినిధి మే 31 విభారె న్యూస్ :- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ తనపై నిరాధార ఆరోపణలు చేయడం బాధను కలిగించిందని సీనియర్ టిడిపి నాయకుడు ఏవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. నంద్యాల మండలం కొత్తపల్లి వద్ద జరిగిన సంఘటనలో భూమా అఖిల ప్రియ చేసిన దాడిలో తమకు గాయాలు కావడం జరిగిందని దీనిపై పోలీస్ స్టేషన్లో తగిన ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనితో పోలీసులు అఖిల ప్రియ పై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. అయితే భూమ అఖిల ప్రియ కూడా తనపై పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని కానీ మహిళా సమాజం సిగ్గుపడేలా తండ్రి లాంటి వయసు ఉన్న తాను అఖిలప్రియ చున్ని లాగి అత్యాయత్నం చేసినట్లు ఫిర్యాదు చేయడం బాధను కలిగించిందన్నారు. ఎటువంటి ఆధారాలు లేని విధంగా ఫిర్యాదు చేయడం మంచిది కాదని పేర్కొన్నారు. అఖిల ప్రియ విధానాల వల్ల కుటుంబ సభ్యులే దూరమవుతున్నారనీ తెలిపారు. భూమా అఖిలప్రియ ను అరెస్టు చేశారని తనను అరెస్టు చేయలేదని ఆరోపించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమా అఖిలప్రియ వర్గం వారు తమపై దాడి చేస్తున్న వీడియో దృశ్యాలు ప్రజలందరూ చూశారని పేర్కొన్నారు. కానీ తనపై అఖిల ప్రియ చేసిన ఫిర్యాదులు ఎటువంటి వాస్తవం లేకపోవడంతో అరెస్టు చేయలేదని విచారణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తాను దాడి చేసినట్లు ఆధారాలు చూపించాలని కోరారు. పలుచోట్ల అక్రమాలకు భూ కబ్జాలకు అఖిలప్రియ పాల్పడినట్లు తెలిపారు. భూమా అఖిలప్రియ ను జైలుకు పంపించిన వెనుక వైసీపీ నాయకుల హస్తం ఉందని తనపై ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. తన ను హత్య చేయడానికి భూమా అఖిలప్రియ సుపారీ ఇచ్చిన కేసులో సీఎం జగన్ కలిసి కేసు కొట్టేపించుకున్నది వాస్తవం కాదా అని విమర్శించారు. భూమా అఖిలప్రియ బంధువులు అప్పు చెల్లించాలని ఇంటి ముందు రా నిరసన వ్యక్తం చేశారని తల్లి తండ్రి నుంచి రాజకీయ వారసత్వం ఆశించినప్పుడు వారి అప్పులు కూడా కట్టాల్సిన బాధ్యత లేదా అంటూ పేర్కొన్నారు. లోకేష్ యువగళనీ పాదయాత్ర ఆళ్లగడ్డలో విజయవంతం కావడానికి టిడిపి కార్యకర్తలు లోకేష్ పై ఉన్న అభిమానంతో వచ్చారని చూసి ఎవరు రాలేదని విమర్శించారు. ఎన్నికలలో ఆళ్లగడ్డ నంద్యాలలో పార్టీ ఆదేశిస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. భూమా అఖిలప్రియ తీహార్ జైలు కైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆరోపించాడు. టిడిపి పార్టీని వదిలే ప్రసక్తే లేదని పార్టీ ఆదేశాల మేరకు కార్యకర్తగానైనా నిలబడి గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు

## పర్యావరణ జీవన శైలి పై అవగాహన



ఆళ్లగడ్డ విభరె న్యూస్: పర్యావరణ జీవన శైలిపై పి. నాగిరెడ్డి పల్లె ప్రజలకు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి అవగాహన కల్పించారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పి నాగిరెడ్డిపల్లే గ్రామంలో పర్యావరణానికి జీవన శైలి" (మిషన్ లైఫ్) కార్యక్రమనీ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కసారి వాడిన ప్లాస్టిక్‌ను ఉపయోగించవద్దని, నీటిని వృధా చేయవద్దని, కలుషితం చేయవద్దని, ఎలక్ట్రానిక్ వృధాను తగ్గించాలన్నారు. వాటి వృధా నుండి కంపోస్ట్ తయారీ వాటిని ఉపయోగాలు వివరించారు. వ్యవసాయంలో డ్రిప్ విధానం, స్థిరమైన ఆహార వ్యవస్థ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలన్నారు. సుస్థిరత, పర్యావరణ పరిరక్షణ కోసం కనీసం ఒక మొక్కనైనా పెంచి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ బిఓ నాగేంద్రయ్య, నూతల సౌత్ బీట్ గార్డు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన భద్రత ఏర్పాట్ల ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన,జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ లు.



కర్నూలు మే 31 విభారె న్యూస్.వైఎస్సార్ రైతు భరోసా కార్యక్రమం సంధర్భంగా కర్నూలు జిల్లా,పత్తికొండ కు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి జూన్ 1 వ తేదీన(గురువారం) రానున్న నేపథ్యంలో పత్తికొండ సెయింట్ జోసెఫ్ పాఠశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ వేదిక ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన,జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్ ,ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్ కలిసి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.

## గిరిజనులకు ద్రోహం చేసిన ముఖ్యమంత్రి గో బ్యాక్ముఖ్యమంత్రి పత్తికొండ పర్యటన ను అడ్డుకుంటాము

ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీ ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప సవాల్



కర్నూలు, మే 31విభారె న్యూస్ : గిరిజన జాబితాలోకి ఇతర కులాలను చేరుస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి గిరిజనులకు ముఖ్యమంత్రి మోసం చేశారు .ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీ ఎస్ ఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో 7 గిరిజన నియోజకవర్గ లు ఉంటే 7 మంది ఎమ్మెల్యే లని వైసీపీకి పగ్గం కడితే అదే గిరిజనులకు అన్యాయం జరిగేలా ఇతర కులాలను గిరిజన జాబితా లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి గిరిజనులకు తీవ్రమైన అన్యాయం చేశారు. 2024 ఎన్నికల్లో గిరిజనుల సత్తా ఏమిటో చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరాజు , జిల్లా కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

## రాక్షస పాలనకి అంతం, ప్రజా పాలనకి ఆరంభం నియంతలతో యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైనది

ఆళ్ళగడ్డ విభరె న్యూస్:- పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం అనే పేరుతో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని చంద్రబాబు, లోకేష్ లను పల్లకిలో మోస్తున్నట్టు చిత్రీకరించిన బ్యానర్లను ఆళ్ళగడ్డ టౌన్ లో వైయస్సార్సీపి నాయకులు ఫ్లెక్సీలను కట్టడాన్ని ఆళ్ళగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య తీవ్రంగ ఖండించారు. కట్టిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని తొలగించని పక్షంలో వైసీపీకి వ్యతిరేకంగా జనసేన తరఫున మేము కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని ఆళ్ళగడ్డ టౌన్ ఎస్ఐ తిమ్మయ్య గారికి మరియు ఆళ్ళగడ్డ మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు గారికి వినతి పత్రం అందజేశారు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించింది బడుగు, బలహీన వర్గాలైనటువంటి ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనార్టీ సోదరులు రాజకీయంగాను, ఆర్థికంగానూ వారిని పల్లకి ఎక్కించడానికి ప్రజల తరఫున పోరాడుతున్నారని జనసేన పార్టీని స్థాపించింది వేరే పార్టీ వాళ్ళను ముఖ్యమంత్రి చేయడానికి కాదని రాష్ట్ర భవిష్యత్తు దృశ్య రాజకీయంగ పవన్ కళ్యాణ్ ఎలాంటి నిర్ణయం తీసుకున్న జనసైనికులుగా పనిచేస్తామని తెలియజేశారు. ఆళ్ళగడ్డ వైసిపి ఎమ్మెల్యే గెలిచి నాలుగు సంవత్సరాలలో నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలి కానీ ఒక పార్టీ అధ్యక్షుని బ్యానర్లు కట్టి జన సైనికులు అభిమానుల మనోభావాలు దెబ్బతినేలా వైసిపి నాయకులు ప్రవర్తించడం ఆళ్ళగడ్డ 2024లో వారి రాజకీయ పతనం మొదలైందని తెలియజేశారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో ప్రతి ఇంటిలో పవన్ కళ్యాణ్ గారు అభిమాని జనసైనికులు ఉన్నారని మీరు అవమానపరిచింది పవన్ కళ్యాణ్ గారిని కాదని లక్షల మంది అభిమానులను అవమానంగా భావిస్తున్నారని 2024లో వైసిపి నాయకులకు సరైన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఆళ్ళగడ్డ వైసీపీ నాయకుల ఎర్ర మట్టి దందా, ఇసుక దందా, మార్కెట్ యార్డ్ లో గోనె సంచుల దందా, అలాగే గేటు వసూళ్ల దందాల గురించి జనసేన పార్టీ తరఫున మేము కూడా ఫ్లెక్సీలు వేయగలమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాబు హుస్సేన్, కోటి, వెంకటసుబ్బయ్య, రమణాచారి, కుమ్మరి నాగేంద్ర, రాము, బ్రహ్మేంద్ర కుమార్, ప్రతాప్, విజయ్, కమల్ భాష, కేశవ తదితరులు పాల్గొన్నారు.





# నేడు ప్రపంచ పాల దినోత్సవం




ప్రపంచ మానవాళి లో పోషకాహార ప్రధాన వనరుగా పాల కు ప్రత్యేక స్థానం ఉంది. పాలు లేకపోతే ప్రపంచం ముందుకు నడవదు అని అనడంలో ఎటువంటి సందేహం లేదు. పాడి రంగాన్ని అభివృద్ధి చేయడానికి, ప్రపంచ పాల ఉత్పత్తుల ప్రాముఖ్యాన్ని ప్రజలకు తెలియ చేయడానికి ఐక్యరాజ్యసమితికి సంబంధించిన ఆహార వ్యవసాయ సంస్థ ప్రతి సంవత్సరం జూన్ 1 న ప్రపంచ పాల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. పాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఈ పాల దినోత్సవం ఏర్పాటుచేయబడింది. 100 శాతం పోషక విలువలు, విటమిన్ బి12 అధికంగా కలిగిన ఆహారమైన పాలు, టీనేజి పిల్లల్లో, విద్యార్థుల్లో, మానసిక, శారీక ఉత్సాహాన్ని, పెరుగుదలను, ఎముకల పటుత్వాన్ని కలిగిస్తాయి. రానురాను వాతావరణ సమతుల్యం లోపం వలన వర్షాలు సరిగ్గా పడక, మేత దొరకక పశుపోషణ కష్టమైంది. దీంతో పాల ఉత్పత్తులు తగ్గిపోయాయి. ఈ పాలను మంచి వ్యాపార వస్తువుగా మలచుకొని అనేక డైరీలు వెలిశాయి. అయితే డైరీల్లో పాలు నిల్వవుండేందుకు అనేక రకాల రసాయనాలు కలుపుతున్నారు. వీటి వల్ల పాలల్లో పోషకాల సంఖ్య తగ్గిపోతోంది. పాల ఉత్పత్తులో ప్రపంచంలో మనదేశం అగ్రభాగాన ఉన్నా, వినియోగంలో మాత్రం పూర్తిగా వెనుకబడ్డాం. ఈ ప్రమాదాన్ని గుర్తించి 2001 జూన్ 1 నుండి ఫుడ్, అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ వారు పాలను సంపూర్ణ ఆహారంగా మార్చారు. కల్తీ లేకుంటే పాలకు మించిన పోషకాహారం లేదు. కల్తీ జరగకుండా ప్రభుత్వమే నిరంతర పర్యవేక్షణ చేయాలి. చిన్న పెద్ద డైరీలు సహకార సంఘాలు నష్టాల బారిన పడకుండా చూడాలి.

# నేడు ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం




తల్లిదండ్రుల దినోత్సవం (గ్లోబల్ పేరెంట్స్ డే)ను ప్రతి ఏడాది జూన్ 1న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. పిల్లలు పెద్దవుతున్నకొద్దీ పెద్దవాళ్లు చిన్నపిల్లలుగా మారిపోతుంటారు. ఉద్యోగాలు, వ్యాపారాల రీత్యా బిడ్డలు వదిలి వెళ్లిపోతుంటే ఒంటరిగా బతకలేక తల్లిదండ్రులు కఠిన పరీక్షలు ఎదుర్కొంటారు. ఈ క్రమంలో వారు పిల్లలతో ఉందామని ఆశపడతారు. కానీ వారి కోరిక నేరవేరదు. దీంతో మానసిక వ్యాధికి గురవుతుంటారు. ఇటువంటివారి వేదనను గుర్తించి ఏడాదిలో ఒక్కరోజైనా వారి ఆశను నేరవేర్చడానికి ఏర్పాటైందే ఈ తల్లిదండ్రుల దినోత్సవం. ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవాన్ని 2012లో యూఎన్ జనరల్ అసెంబ్లీ తీర్మానం చేసింది. తల్లిదండ్రుల దినోత్సవాన్ని నిర్వహించాలన్న ప్రతిపాదన అమెరికాలో మొదలైంది. 1984లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ అధికారికంగా ఈ దినోత్సవానికి ఆమోద ముద్రవేశారు. దీంతో అప్పటి నుంచి తల్లిదండ్రుల దినోత్సవాన్ని ప్రపంచ దేశాలు నిర్వహిస్తున్నాయి. వివిధ దేశాల్లో ఈ దినోత్సవాన్ని వేరువేరు తేదిల్లో జరుపుకుంటారు. తల్లిదండ్రుల విషయంలో ఎటువంటి భేదం ఉండకూడదని సుప్రీం కోర్టు ఆదేశించడంతో పేరెంట్స్ డే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. ప్రస్తుతం ఈ కోవిడ్ 19 మహమ్మారి సమయంలో తల్లిదండ్రుల తమ పిల్లల విషయంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, వారి పట్ల వహిస్తున్న శ్రద్ధ అభినందనీయం. అంతేకాదు శ్రామిక కుటుంబాలు ఈ విపత్తు సమయంలో కాలిబాటన తమ సొంత గూటికి వెళ్తున్నప్పుడు వెంట తమ పిల్లలు మరో వైపు లగేజీ ఇంకోవైపు అధిక ఉష్ణోగ్రతలను, ఆకలిదప్పులను ఓర్చుకుంటూ ప్రపంచమంతా విస్మయం చెందేలా వారు సాగించిన పయనానికి ప్రభుత్వాలే కదిలి వచ్చేలా చేశారు. ఇలాంటి ఆపద సమయంలో కుటుంబం ఆసరా, తల్లిదండ్రుల తమ పిల్లల పట్ల వహించే బాధ్యతలను, తల్లిదండ్రుల గొప్పదనాన్ని ప్రపంచానికి తెలియజేయడమే కాక గుర్తించేలా చేసింది. ఈ యాంత్రిక జీవనంలో పిల్లలు తమ తల్లిదండ్రులను వృద్ధాప్యంలో వారిని నిర్లక్ష్య చేయకుండా, వృద్ధాశ్రమాలకు తరలించి చేతులు దులుపుకోకుండా వారికి సేవలు చేయడం, మన భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు చేసిన వారి పట్ల బాధ్యతయుతంగా ఉండేలా చేయడం, అందరూ తమ తల్లిదండ్రులను పేమానురాగాలతో చూసుకునేలా చేయడం మొదలైనవి ఈ దినోత్సవం ముఖ్యోద్దే శాలు.

# బ్రిజ్ భూషణ్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు..? కేంద్రాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ : రెజ్లర్లను లైంగికంగా వేధించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిలదీశారు. గత కొంతకాలంగా దేశ రాజధానిలో రెజ్లర్లు వివిధ రూపాల్లో నిరసనలు ఆందోళనలు తెలుపుతున్న కూడా కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి రెజ్లర్లు లేవనెత్తుతున్న అంశాలను పరిగణలోకి తీసుకుని తగిన పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కష్టపడి, నిబద్ధతతో, దేశభక్తితో మహిళా రెజ్లర్లు ప్రపంచానికి భారతదేశ ప్రతిభను కనబరిచారనీ ఆమె పేర్కొన్నారు. దేశ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా రెజ్లర్ల సమస్యల గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పోక్సో వంటి తీవ్రమైన అభియోగాలు ఉన్నప్పటికీ నిందితుడు బయట తిరుగుతున్నాడని, బాధితులకు న్యాయాన్ని నిరాకరించరాదని స్పష్టం చేశారు. దేశానికి బంగారు పతకాలు సాధించిన మహిళ క్రీడాకారుల పట్ల అనుచితంగా వ్యవహరించడం తగదని హెచ్చరించారు. ఈ వ్యవహారాన్ని మొత్తం ప్రపంచమంతా చూస్తోందని, దేశ ప్రజలు కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి చర్యలు తీసుకోవాలని కవిత సూచించారు.

# పండుగ వాతావరణంలో దశాబ్ది వేడుకలు నిర్వహించాలి

## రాష్ట్ర దశాబ్ద వేడుకలు నిర్వహణ పై ముందస్తు సమావేశం నిర్వహించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి

జయశంకర్ భూపాలపల్లి, మే 31 పండుగ వాతావరణంలో ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలు నిర్వహించాలని రాష్ట్ర గిరిజన మహిళ సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం సాయంత్రం ఇల్లందు క్లబ్ హౌస్ నందు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్ల పై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 9 సంవత్సరాల స్వయం పాలన పూర్తి చేసుకోని 10వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా జూన్ 2 నుంచి జూన్ 22 వరకు 21 రోజుల పాటు వైభవంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి అన్నారు. శతాబ్ది కాలంలో జరగని అభివృద్ధి, సంక్షేమం తెలంగాణ 9 ఏళ్ళలో సాధించిందని మంత్రి అన్నారు. నీటిపారుదల రంగంలో, విద్యుత్తు రంగంలో సాధించిన విజయాల కారణంగా సాగు విస్తీర్ణం పెరిగిందని, పంజాబ్ కు దీటుగా నేడు తెలంగాణ లో వరి సాగు జరుగుతుందని, భూములకు భారవైన స్థాయిలో వరి పంట పండుతుందని అన్నారు. గతంలో ప్రభుత్వ వైద్య రంగం పై ఉన్న అపోహలను తొలగిస్తు ప్రజలకు భరోసా కల్పించేలా వైద్య రంగం అభివృద్ధి చేశామని, ప్రతి జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు, మాతా శిశు సంరక్షణ ఆసుపత్రులు, డయాలసిస్ కేంద్రాలు, డయాగ్నొస్టిక్ హబ్, బస్తీ దవఖానాలు, పల్లె దవాఖానాలు ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, కేసిఆర్ కిట్, కంటి వెలుగు లాంటి అద్భుతమైన కార్యక్రమాలు విజయవంతం అమలు చేశామని అన్నారు. ప్రజలకు త్రాగునీరు, విద్యుత్ వంటి కనీస మౌలిక వసతులు కూడా లేకుండా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాల పాలన ముగిసే నాటికి అన్ని రంగాల్లో సమూల మార్పులు సాధించామని, నీటి పారుదల రంగంలో సాధించిన ప్రగతికి ప్రపంచ వ్యాప్తంగా అభినందనలు వెలులెత్తాయని, కరెంట్ కష్టాలతో ఇబ్బంది పడ్డ తెలంగాణ నేడు 24 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నామని మంత్రి అన్నారు. విద్యారంగం, గ్రామీణాభివృద్ధి, మున్సిపాలిటీలలో అద్భుతమైన ప్రగతి సాధించామని, గ్రామీణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో తెలంగాణ రాష్ట్రం అధిక సంఖ్యలో అవార్డులు వచ్చాయని, ఇటీవల ప్రకటించిన కేంద్ర అవార్డులలో 30% మన రాష్ట్రానికి రావడం గర్వకారణమని మంత్రి తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల ప్రతి రంగంలో తెలంగాణ అద్భుత ఫలితాలు సాధించిందని, మన ప్రగతిని నలుదిక్కులా ఘనంగా చాటుతూ పకడ్బందీగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి తెలిపారు. రాష్ట్ర దశాబ్ది వేడుకల గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఘనంగా నిర్వహించాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా మన తెలంగాణ రాష్ట్ర సాధించిన విజయాలు ఘనంగా నిర్వహించాలని మంత్రి తెలిపారు. జిల్లాలో జరుగుతున్న వరి ధాన్యం కొనుగోలు పై ప్రతిపక్షాలు అనవసరముగా రాద్ధాంతం చేస్తున్నారని ఇతర రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే రైతులు పండించిన పంటను మద్దతు ధర పై ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా వేడుకలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద లబ్ది చేకూరిన లబ్దిదారుల వివరాలు గ్రామాల వారిగా నివేదిక తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. సంక్షేమ సంబురాలు సందర్భంగా గొర్రెల పంపిణీ రెండవ విడత, అవకాశం ఉన్న చోట భూ పట్టాల పంపిణీ, ప్రారంభిస్తామని అన్నారు. పట్టణ ప్రగతి రోజున సఫాయి కార్మికులకు సన్మానం నిర్వహించాలని, మున్సిపాల్టీలలో సఫాయిన్న సలామన్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు చేసిన మేలు, వారికి కల్గిన లబ్ది వివరాలు గ్రామాల వారిగా ఫ్లెక్సీలు, పోస్టర్లు రైతు వేదికలతో పాటు గ్రామాల్లో ముఖ్య ప్రదేశాలో ప్రదర్శించాలని అన్నారు. సాగునీటి దినోత్సవం సందర్భంగా గతంలో ఉన్న ఆయకట్టు, ప్రస్తుత పరిస్థితి, అదనపు తూములు, చెరువులు, చెక్ డ్యాంల సంపూర్ణ సమాచారం అందించాలని అన్నారు. సంక్షేమ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు కల్గిన లబ్ది వివరాలతో ప్రతి గ్రామంలో పోస్టర్ ఏర్పాటు చేయాలని, గ్రామాల వారిగా లబ్దిదారుల వివరాలు ప్రజాప్రతినిధులకు అందించాలని కోరారు. పల్లె ప్రగతి లో భాగంగా గ్రామాల్లో మారిన స్వరూపం, పెరిగిన పచ్చదనం, మౌలిక వసతులు తెలియజేస్తు గ్రామాల వారీగా నాడు నేడు పరిస్థితుల ఫోటోలు ప్రదర్శించాలని అన్నారు. ఓడిఎఫ్+ వల్ల తగ్గిన వ్యాధులు వివరాలతో నివేదిక ఉండాలని అన్నారు. అనంతరం 21 రోజుల పాటు నిర్వహించే దశాబ్ది వేడుకలకు రోజుల వారిగా చేపట్టాల్సిన చర్యలు పై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీహర్షిని ఎస్పీ సురేందర్ రెడ్డి ఆదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ టిఎస్ దివాకర, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ డీఎఫ్ లావణ్య మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట్రాణి సిద్దు వైస్ చైర్పర్సన్ ఎంపీపీలు బి.రాణీబాయి రామారావు, పీ.సమ్మయ్య, మలహర్రావు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# సభను విజయవంతం చేసిన ప్రజానీకానికి కృతజ్ఞతలు

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే,డాక్టర్ గువ్వల బాలరాజు

నాగర్ కర్నూల్ సభను విజయవంతం చేసిన అచ్చంపేట ప్రజానీకానికి కృతజ్ఞతలు...ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే,డాక్టర్ గువ్వల బాలరాజు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ బుధవారం మధ్యాహ్నం అచ్చంపేట నియోజకవర్గం లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ప్రెస్ మీట్ నిర్వహించిన ప్రభుత్వ విప్,అచ్చంపేట ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ నిన్న అచ్చంపేట నియోజకవర్గంలో జరిగిన ధన్యవాద సభను విజయవంతం చేసిన అచ్చంపేట ప్రజానీకానికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రైతులు ప్రజలు కార్యకర్తలు స్వచ్ఛంగా సభకు తరలివచ్చారు. ఉహకందని విధంగా వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో అచ్చంపేటలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించుకోవడం చాలా సంతోషకరం. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో దేశ రాజకీయాల్లో కెసిఆర్ గారు ముందడుగు వేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కోటి ఎకరాల మాగానికి నీరు అందిచారు. కోట్లాది రూపాయలతో అచ్చంపేటలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు తీసుకోవడం జరిగింది. అచ్చంపేట రైతులందరికి సాగునీటి అవసరాల కోసం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2300 కోట్లతో ప్రాజెక్టును మంజూరు చేసారు. నిన్న జరిగిన బహిరంగ సభకు దాదాపుగా 25 వేల నుంచి 30వేల జనాభా వచ్చారు.

# ఏఐతో మానవాళి అంతరించిపోతుంది : టెక్ దిగ్గజాల వార్నింగ్

న్యూయార్క్ : చాట్‌జీపీటీ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్స్‌కు విశేష ఆదరణ లభిస్తున్న క్రమంలో ఏఐపై టెక్ ప్రపంచంలో విస్తృత చర్చ సాగుతోంది. ఏఐతో కొలువుల కోత తప్పదనే ఆందోళన నెలకొన్న క్రమంలో ఏఐ విపరిమాణాలపైనా గుబులు రేగుతోంది. ఏఐతో మానవాళికి ముప్పు తప్పదని టెక్ దిగ్గజాలు హెచ్చరిస్తుండగా తాజాగా చాట్‌జీపీటీ సృష్టికర్త శామ్ అల్ట్‌మన్ సైతం ఏఐపై బాంబు పేల్చారు. ఓపెన్‌ఏఐ వ్యవస్థాపకులు అల్ట్‌మన్, మైక్రోసాఫ్ట్ సీటీవో కెవిన్ స్కాట్ వంటి టెకీలు ఏఐ సమాజానికి పెనుముప్పుగా పరిణమిస్తుందని హెచ్చరించారు. మహమ్మారులు, అణు యుద్ధాలు మానవాళికి ఎలాంటి విధ్వంసాన్ని మిగుల్చుతాయో ఏఐ కూడా అలాంటి ముప్పేనని స్పష్టం చేశారు. ఏఐని నియంత్రించాలని, ఇది మానవాళి ముందుంచే ముప్పులను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలని కోరుతూ సెంటర్ ఫర్ ఏఐ సేఫ్టీ విడుదల చేసిన ప్రకటనపై పెద్దసంఖ్యలో ఎగ్జిక్యూటివ్‌లు, విద్యావేత్తలు సంతకాలు చేశారు.

# భారత్‌లోకి అక్రమంగా చొరబడే యత్నం.. సరిహద్దుల్లో ముగ్గురు ఉగ్రవాదులు అరెస్ట్



జమ్ముకశ్మీర్: పాకిస్థాన్ నుంచి జమ్ముకశ్మీర్‌లోకి ఉగ్రవాదుల చొరబాటు యత్నాన్ని భారత సైన్యం తిప్పికొట్టింది. మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంటకు జమ్ముకశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్ గుండా కొందరు ఉగ్రవాదులు వాస్తవాధీన రేఖ దాటి భారత్‌లో చొరబడేందుకు ప్రయత్నించారు. అర్ధరాత్రి వేళ భారీగా వర్షం పడుతున్న సమయాన్ని వారు చొరబాటుకు ఎంచుకున్నారు. అయితే, జమ్ముకశ్మీర్ పోలీసులతో కలిసి సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న భారత సైన్యం ఉగ్రవాదుల చొరబాటును గమనించి కాల్పులు జరిపింది. ప్రతిగా ఉగ్రవాదులు కూడా ఎదురుకాల్పులు జరిపారు. కాల్పులు ఆగిపోయిన అనంతరం భద్రతా బలగాలు ఘటనా ప్రాంతానికి వెళ్లి పరిశీలించగా ముగ్గురు ఉగ్రవాదులు గాయాలతో పడి ఉన్నారు. ఆ ముగ్గురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్న భద్రతా సిబ్బంది వారి నుంచి భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అంతేగాక మందుపాతరలకు ఉపయోగించే దాదాపు 10 కేజీల మందుగుండు సామాగ్రిని కూడా సీజ్ చేశారు. ఘటనా ప్రాంతంలో ఇంకా గాలింపు కొనసాగుతున్నది. కాగా, ఉగ్రవాదుల కాల్పుల్లో ఒక జవాన్‌కు కూడా గాయాలయ్యాయి.

# గుర్తింపు కోల్పోనున్న 150 మెడికల్ కాలేజీలు !



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా 150 మెడికల్ కాలేజీలభవిష్యత్తు ప్రశ్నార్థకంలో పడింది. ఆ కాలేజీల అనుమతి రద్దు అయ్యే అవకాశాలు ఉన్నాయి. అరకొర వసతులతో ఆ కాలేజీలు నడుస్తున్నాయని, రూల్స్ విరుద్ధంగా ఆ కాలేజీలు ఉన్నట్లు జాతీయ మెడికల్ కమిషన్ పేరన్కొన్నది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 40 మెడికల్ కాలేజీలు తమ గుర్తింపును కోల్పోయినట్లు ఎన్ఎంసీ తెలిపింది. గుర్తింపు కోల్పోయే మెడికల్ కాలేజీలు ఎక్కువ శాతం గుజరాత్, అస్సాం, పుదుచ్చేరి, తమిళనాడు, పంజాబ్, ఏపీ, త్రిపుర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఉన్నాయి. ఇటీవల అండర్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు నిర్వహించిన తనిఖీల్లో మెడికల్ కాలేజీల గురించి తెలిసింది. సీసీటీవీ కెమెరాలు, ఆధార్ కార్డు లోపాలు, బయోమెట్రిక్ హాజరు, బోధనా సిబ్బంది సరిగాలేకపోవడం లాంటి అంశాలను కూడా గుర్తించారు. అయితే గుర్తింపు రద్దు విషయంలో మెడికల్ కాలేజీలు తమకు 30 రోజుల్లోగా అభ్యర్థన చేసుకోవచ్చు అని ఎన్ఎంసీ తెలిపింది. ఒకవేళ ఆ అభ్యర్థనను తిరస్కరిస్తే, వాళ్లు కేంద్ర ఆరోగ్యశాఖను సంప్రదించవచ్చు.

# స్కూటీని ఢీ కొట్టి 100 మీటర్లు ఈడ్చుకెళ్లిన స్కార్పియో.. ఇద్దరు చిన్నారులు సహా నలుగురు మృతి

ఉత్తరప్రదేశ్ లక్నో ) లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్కూటీ ని ఢీ కొట్టిన స్కార్పియో వాహనం అలాగే 100 మీటర్లకు పైగా ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఓ ఎస్‌యూవీ కారు స్కూటీ ని బలంగా ఢీ కొట్టి అలాగే 100 మీటర్లు ఈడ్చుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారు కింద ఓ కుటుంబం ఇరుక్కుపోయింది. అనంతరం కారు ఓ చెట్టును ఢీ కొట్టి ఆగిపోయింది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కారు కింద ఇరుక్కుపోయినవారిని బయటకు తీసి సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. స్కూటీ రిజిస్ట్రేషన్ నంబర్ ఆధారంగా మృతులు సీతాపూర్‌కు చెందిన రామ్‌సింగ్ (35), అతని భార్య, ఇద్దరు పిల్లలుగా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వారు వెల్లడించారు.



# నిలువునా ముంచుతున్న నకిలీ విత్తనాలు

కర్నూలు, మే 31, కిలీ విత్తనాలు రైతులను నిలువునా ముంచుతున్నాయి. తక్కువ ధరకు వస్తు?న్నాయనే ఆశతో కొనుగోలు చేసి నష్టాలపాలౌతున్నారు. వేసవి దుక్కులు ప్రారంభం నుంచే నకిలీ మాఫియా తమ కార్యకలాపాలను విస్తరింపజేసేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఏడాదికేడాది అసలు విత్తన కంపెనీలను పోలినట్లుగా తయారు చేస్తూ.. ప్యాకింగ్ లో ఎలాంటి తేడా లేకుండా జాగ్రత్త పడుతూ వాటిని రైతులకు అంటగడుతున్నారు. ఫలితంగా రైతులు నిలువునా మునుగుతున్నారు. నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, కర్నూలు ప్రాంతాలను కేంద్రాలుగా చేసుకుని మరీ దందా సాగిస్తున్నారు. కొందరు బస్సులు, ఇతర వాహనాల్లో తరలిస్తున్న వారిని విజిలెన్స్, వ్యవసాయ, పోలీసు శాఖలు సమన్వయంతో పట్టుకుంటున్నారు. అయితే వీటిని పూర్తిస్థాయిలో నకిలీ విత్తనాలకు బ్రేకులు వేయడం లేదనే విమర్శలున్నాయి. వేయలేకపోతున్నారనే విమర్శలున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 నియోజక వర్గాలు, 57 మండలాలు, 921 రెవెన్యూ గ్రామాలు, 993 పంచాయతీలున్నాయి. 40.52 లక్షల జనాభా, 9.06 లక్షల హెక్టార్ల సాగు భూమి ఉంది. ప్రతి ఏడాది ఖరీఫ్ సీజన్ కు ముందుగానే నకిలీ విత్తనాలు మాఫియా పుణ్యమానీ పురుడు పోసుకుని రైతులను నట్టేటా ముంచేందుకు సిద్ధం చేస్తోంది. మే మాసం చివరి వారం నుంచే ఈ తంతు ప్రారంభించి జూన్ మాసంలో రైతులకు అంటగడుతోంది. రైతులు తొలకరి చినుకులు పడగానే విత్తనాలు వేసి దిగుబడి కోసం ఎదురు చూసే సమయానికి నష్టపోయామని తెలిసి బోరున విలపించడం అనవాయితీగా మారింది. ఉమ్మడి జిల్లాలో 20 నుంచి 40 జిన్నింగ్ మిల్లులు ఉండడం, ప్రముఖ వ్యాపారులు సీడ్ఆర్గనైజర్ల పేరిట మాఫియాగా ఏర్పడి నాసీరకం విత్తన సరఫరా చేస్తున్నారు. ఏపీ, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో సామ్రాజ్యాన్ని విస్తరించి దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే గతేడాది నకిలీ పత్తి విత్తన వినియోగంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో లక్షలాదిఎకరాల్లో పంటను కోల్పోయారు. సీడ్ ఆర్గనైజర్లు,దళారులు, దుకాణ దారులతో కూడిన మాఫియా పటిష్ట నెట్వర్క్ ను ఏర్పరచుకుని తమ కార్యకలాపాలను సజావుగా సాగిస్తోంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా వాటిని విక్రయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. విత్తనోత్పత్తి క్రమంలో నాణ్యతపై లేబొరేటరీల్లో పరీక్షించాలి. వ్యవసాయాధికారి మూడుసార్లు తనిఖీ చేయాలి. ఈ పంటలను ప్రత్యేకంగా కోసి ప్రాసెసింగు తీసుకురావాలి. వీటిని డీఎన్ఏ పరీక్షలో గానీ, గ్రోఔట్ ద్వారా పరీక్షించి నాణ్యతను, జెనెటిక్ ప్యూరిటీని నిర్ధారిస్తారు. ఈ ప్రక్రియలో ఎక్కడ లోపం జరిగినా 98-99 శాతం నాణ్యత లేకపోయినా అది నాసీరకం కిందరకు వస్తుంది. విత్తనాల్లో మొలక శాతం 65 నుంచి 90 వరకు ఉండాలి. పత్తిలో మొలకశాతం 75 ఉండాలి. అంతకంటే తక్కువుంటే నాసీరకం గానీ, నకిలీ కింద లెక్కగడుతారు. అలాగే పత్తిలో బీటీ ప్రొటీన్ 90 శాతం ఉండాలి. ఈ మేరకు నాణ్యత ఉన్న వాటినే కంపెనీలు రైతులకు విక్రయించాలి. అంతేకాకుండా విత్తనాల ప్యాకెట్ల లేబుల్ పై ఆ విత్తనం నిర్దేశిత ప్రాంతానికిసరిపోతుందో లేదో విశదీకరించాలి. నాణ్యత శాతం, మొలక, తేమ శాతం, పత్తికి బీటీ ప్రొటీన్ శాతం వంటివి ఉండేలా చూడాలి. లాట్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలి. పత్తికి జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రైజల్ కమిటీ ధ్రువీకరణ ఉండాలి. ఇవి ఉంటేనే నాణ్యమైన విత్తనంగా గుర్తిస్తారు. జనరల్ సీడ్ సర్టిఫికేషన్ స్టాండర్డ్స్ ప్రకారం ప్రయివేట్ వెరైటీలకు ఆయా కంపెనీల స్వీయ ధ్రువీకరణ చేసుకుంటే చాలు లైసెన్స్ వచ్చినట్టే. ఆ విధంగా విత్తన చట్టం వెసులుబాటు కల్పిస్తోంది. అయితే స్వీయ ధ్రువీకరణ, విత్తనోత్పత్తి మీద నియంత్రణ విత్తన చట్టంలో లేకపోవడాన్ని ఆసరాగా తీసుకుని కొన్ని కంపెనీలు నకిలీ వరిలో విత్తన దందాకు తెరతీస్తూ రైతుల్ని నట్టేట ముంచుతున్నాయి. అక్రమార్కులు, వ్యాపారులు కుమ్మక్కై నిర్దేశిత ప్రమాణాల ప్రకారం లేని విత్తనాలను, గడువు ముగిసిన విత్తనాలను, స్థానికంగా తయారు చేసిన విత్తనాలను పెద్ద ఎత్తున రైతులకు అంటగడుతూ విత్తన మాఫియా జేబులు నింపుకుంటోంది. ప్రభుత్వ విత్తనాలు చాలినన్ని లభించకపోవడం, నకిలీ విత్తనాలు తక్కువ ధరకు లభిస్తుండంతో రైతులు వీటిని కొని మోసపోతున్నారు. వీటి విక్రయాల్లో వాళ్లు పేరుగాంచిన కంపెనీల అసలును పోలిన అందమైన లేబుళ్లను ముద్రించి ఆకర్షణీయమైన ప్యాకింగ్ లతో రైతులను బురిడీ కొట్టిస్తున్నారు. సాధారణంగా ఏ విత్తనాల ఖరీదు ఎక్కువగా ఉంటుందో ఆ విత్తనాలకు సంబంధించే నకిలీ విత్తనాలు పుట్టు కొస్తుంటాయి. కొంతమంది ఆర్గనైజర్లు, దళారులు కుమ్మకై ఉత్పత్తి చేస్తున్న నకిలీలో సింహభాగం పత్తి విత్తనం కావడం గమనార్హం. ఉదాహరణకు ఒక ఎకరాలో పత్తి సాగుకు ఏకంగా రూ.1,500 విలువైన విత్తనాలను విత్తాల్సి ఉంటోంది. ఈ కారణంగానే ఈ పంటకు సంబంధించి తక్కువ ధరతో నకిలీ విత్తనాలు పుట్టుకొస్తున్నాయి. రైతులు కూడాఎప్పటికప్పుడు ధర తక్కువగా ఉంది కదా అని వాటినే కొనుగోలు చేస్తూ దిగుబడి రాక మోసపోతున్నారు. ఈ సారి పత్తి సాగు మరింత పెరుగుతుందనే అంచనాల నేపథ్యంలో నకిలీ పత్తి విత్తనాలు మార్కెట్ ను ముంచెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే నకిలీ విత్తనాలు ఉత్పత్తి ముఠాలు, కొంత మంది వ్యాపారులు సన్నాహాలు చేసుకునే క్రమంలో పోలీసులకు అడ్డంగా పట్టు పడుతుండడం విశేషం. కర్నూలు జిల్లాలో పత్తిని ఎక్కువగా పశ్చిమ ప్రాంతంలో సాగు చేస్తారు. గతేడాది దాదాపు 3 లక్షల హెక్టార్లలో పత్తి సాగు కాగా, ఈ ఏడాది అదే స్థాయిలో పత్తి సాగు అయ్యే అవకాశాలున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాకు 15 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు అవసరంగా గుర్తించగా ఇప్పటివరకు 8 లక్షలకు పైగా విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. సాధారణంగా పత్తి మొక్కజొన్న, మిర్చి నూటికి నూరు శాతం ప్రయివేట్ కంపెనీలే సమకూర్చుతున్నాయి. ఇక కంది,

వరిలో 50 శాతం కూడా ప్రయివేట్ విత్తనమే. ఇవన్నీ కూడాచట్టం పరిధిలోకి రావు. ఇదే సమయంలో విత్తు కొరత, అధిక ధరలు నకిలీ విత్తన విక్రయాలకు తెర లేపుతున్నాయి. చిన్నాపెద్దా కంపెనీలు నాసీరకం విత్తనాలు విక్రయిస్తున్నాయి. ఈ క్రమంలోనే వీటికి సంబంధించి జిల్లాలో 150 మంది వరకు ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారం. రైతులకు, కంపెనీలకు మధ్య బ్రోకర్లుగా వ్యవహరిస్తూ కొందరు ఫర్టిలైజర్ దుకాణ నిర్వాహకులు కల్తీ విత్తనాలను అంటగడుతున్నారు. ఇవేమీ తెలియని రైతులు నకిలీ విత్తనాలు వినియోగించి పంట ఉత్పత్తులు రాగా నిండా మునిగిపోతున్నారు. చేసిన అప్పులు తీర్చలేక బలవణ్మరణాలకు పాల్పడుతున్నారు. గతంలో జిల్లాలో దాదాపు 10 కంపెనీలపై అధికారులు తూతూ మంత్రంగా దాడులు చేసి చేతులు దులుపుకున్నారు. 10 కంపెనీలపై చేసిన దాడుల్లో రీసైక్లింగ్ వ్యవహారం బయటపడింది. ఒక విత్తన డీలర్ ఒక సాధారణ పత్తి విత్తన ప్యాకెట్ అమ్మితే రూ.25 నుంచి రూ.30 ల వరకు లాభం వస్తుంది. అదే బీటీ -3 విత్తన ప్యాకెటు విక్రయిస్తే రూ.500, లూజ్ విక్రయిస్తే కిలోకు రూ. వెయ్యి చొప్పున మిగులుతాయి. ఈ క్రమంలోనే నకిలీ విత్తన వ్యవహారానికి తెర తీస్తూ అనేక ముఠాలు పోలీసులకు అడ్డంగా దొరికిపోతున్నారు.

## లోకేష్ నియోజకవర్గం మార్పు..?

గుంటూరు, మే 31, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రస్తుతం యువగళం పాదయాత్రలో ఉన్నారు. వచ్చే ఏడాది జూన్ నాటికి గాని ఆయన పాదయాత్ర పూర్తయ్యే అవకాశం లేదు. చంద్రబాబు తర్వాత భావినేతగా ఎదగాలంటే లోకేష్ ఆ మాత్రం రిస్క్ చేయక తప్పదు. అయితే ఆయన మంగళగిరి నియోజకవర్గం నుంచి ఈసారి పోటీ చేస్తారా? లేదా? అన్నది హాట్ టాపిక్గా మారింది. రెండోసారి కూడా లోకేష్ను ఓడించాలన్న ఉద్దేశ్యంతో వైసీపీ హైకమాండ్ తీరు ఉంది. మంగళగిరిలో పోటీ చేస్తే ఓడించడానికి అన్ని రకాల శక్తిసామర్థ్యాలతో పాటు వ్యూహాలను కూడా అధికార పార్టీ అనుసరిస్తుంది. లోకేష్ను ఓడించి మానసికంగా దెబ్బతీయడమే కాకుండా, అమరావతిలో తమ పట్టును నిలబెట్టుకోవాలన్న ద్విముఖ వ్యూహంలో జగన్ ఉన్నట్లే కనపడుతుంది. అందుకోసమే రాజధాని అమరావతి ప్రాంతంలో ఆర్ 5 జోన్లో యాభై వేల మందికి పైగా జగన్ పట్టాలను నిన్న పంపిణీ చేశారు. పండగలాగా జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దయెత్తున జనం హాజరయ్యారు. వీరంతా మంగళగిరి ఓటర్లుగా త్వరలో మార్చే ప్రక్రియను కూడా అధికార పార్టీ చేపడుతుంది. ఒక్కొక్క కుటుంబంలో ముగ్గురు ఉన్నా లక్షా యాభై వేల ఓట్లుంటాయి. ఇద్దరుంటే లక్ష ఓట్లు ఖచ్చితంగా ఫ్యాన్ గుర్తుపై పడతాయి. దీంతో దాదాపు లక్షకు పైగా ఓట్లు వైసీపీ ఖాతాలో పడినట్లే అనుకోవాల్సి ఉంటుంది. ఇది మంగళగిరి వైసీపీకి పెద్ద ఎస్సెట్గా మారబోతుంది. టీడీపీ అభ్యర్థి మళ్లీ గెలుపు కోసం శ్రమించాల్సి ఉంటుంది. అసలే మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ గెలిచి దశాబ్దాలు దాటుతుంది. 1983లో ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఒకసారి, 1985లో మరొకసారి మాత్రమే అక్కడ టీడీపీకి గెలుపు సాధ్యమయింది. ట్రాక్ రికార్డు కూడా బాగా లేకపోవడంతో ఆ తర్వాత అక్కడ టీడీపీ కూడా పోటీ చేసే సాహసం చేయలేదు. 2014లో టీడీపీ తరుపున గంజి చిరంజీవి, 2019లో నారా లోకేష్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అక్కడ చేనేత సామాజికవర్గానికి చెందిన వారు ఎక్కువ. ఇప్పటికే ఆ సామాజికవర్గానికి చెందిన ముఖ్య నేతలైన మురుగుడు హనుమంతరావుకు ఎమ్మెల్సీ పదవిని, 2014లో పోటీ చేసి ఓటమి పాలయిన గంజి చిరంజీవిని వైసీపీలోకి తీసుకుని జగన్ నామినేటెడ్ పదవి ఇచ్చారు. దీనికి తోడు అదనంగా ఇప్పుడు యాభై వేల మంది ఓట్లు కలుస్తున్నాయి. దీంతో లోకేష్ మంగళగిరిలో మరోసారి పోటీ చేయడంపై సందిగ్ధత నెలకొంది. మంగళగిరిలో పోటీ చేయడం రిస్క్ అనే చాలా మంది సీనియర్ నేతలు చంద్రబాబుకు సూచిస్తున్నట్లు తెలుస్తోంది. పాదయాత్ర చేస్తున్నారు కనుక లోకేష్ను మరో నియోజకవర్గానికి షిఫ్ట్ చేయడం మంచిదన్న సూచనలు ఎక్కువగా అందుతున్నాయి. ఈ నేపథ్యంలో నారా లోకేష్ కోసం కొన్ని నియోజకవర్గాలను సెలెక్ట్ చేసి ఉంచారని సమాచారం. అందులో భాగంగా గుంటూరు జిల్లాలోని పెదకూరపాడు, విశాఖ జిల్లాలోని రాజాం, అనంతపురం జిల్లాలోని కల్యాణదుర్గం నియోజకవర్గాలను పార్టీ నేతలను పరిశీలించి ఓకే చేసినట్లు చెబుతున్నారు. మంగళగిరిలో పోటీ చేసి రిస్క్ తీసుకోవడం కంటే సేఫ్ ప్లేస్కు షిఫ్ట్ అవ్వడం బెటరన్న అభిప్రాయం చంద్రబాబు కూడా వ్యక్తం చేసినట్లు సమాచారం. అందుకోసమే లోకేష్ అభిప్రాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్న తర్వాత దీనిని ఫైనల్ చేయనున్నారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. వెనక్కు తగ్గితే జగన్ వల్లే నియోజకవర్గం మారారన్న విమర్శలను కూడా చినబాబు ఎదుర్కొనాల్సి ఉంటుంది. అందుకనే ఆయన పోటీ చేయడం, చేయకపోవడం అనేది ఆయన చేతిలోనే ఉంది. డెసిషన్ మాత్రం లోకేష్ దే. అయితే ఆయన మరోసారి రిస్క్ చేసుకుంటారా? అన్నది తేలాల్సి ఉంది.



## వైసీపీని మించి టీడీపీ...

విజయవాడ, మే 31, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నవరత్నాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. నాలుగేళ్లుగా పథకాల అమలు కోసం అభివృద్ధిని పక్కన పెట్టడంతో విపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారని ఆరోపిస్తున్నాయి. టీడీపీ అధినేత, ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబు ఈ విషయంపై తీవ్ర విమర్శలు చేసేవారు. మరి ఇప్పుడు మహానాడులో మొదటి విడత మేనిఫెస్టోలో ఆరు పథకాలను ప్రకటించారు. ఇవన్నీ ఉచిత పథకాలే. మరి వైఎస్ఆర్సీపీ అధినేత జగన్ అమలు చేస్తున్న పథకాల వల్ల రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు పడితే... మరి చంద్రబాబు ప్రకటించిన పథకాల వల్ల సమస్యలు రావా ? అనేది ఎక్కువ మందికి వస్తున్న సందేహం. చంద్రబాబు తన సహజశైలికి విరుద్ధంగా వెళ్లారా అన్న అభిప్రాయం కూడా అక్కడే వినిపిస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో పరిస్థితి ఎలా ఉంది ?. ఒకటో తేదీన ఉద్యోగులకు జీతం ఇవ్వాలంటే ఆర్బీఐ దగ్గర అప్పు పుట్టించుకోవాల్సిన పరిస్థితి. ఒక్క జీతాలే కాదు ఏ పథకం ఇవ్వాల్సి వచ్చినా అదే. రాష్ట్రం ఎక్కడ ఆస్తులు తాకట్టు పెట్టగలిగేవి ఉంటే తాకట్టు పెట్టి తెచ్చుకునే అప్పులు తెచ్చారని టీడీపీ నేతలు చాలా కాలంగా ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితి రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా మారదు. ఇప్పుడు పథకాలకే సరిపోని నిధులు.. అప్పుడు టీడీపీ పథకాలు అమలు చేయడానికి ఎలా సరిపోతాయన్నది ఇప్పుడు ప్రజలకూ వస్తున్న సందేహం. దీనికి టీడీపీ నేతలు సంపద సృష్టి అనే మాట ద్వారా సమాధానం చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య పరిస్థితి దీన స్థితికి చేరిందని నిపుణులు చెబుతున్నారు. వచ్చే ప్రభుత్వానికి అప్పులు, తాకట్టు అనే ఆప్షన్ కూడా ఉండదని అంటున్నారు. ఖచ్చితంగా వచ్చే ప్రభుత్వం పథకాలు అమలు చేయాలంటే సంపద సృష్టించాలి. ఆదాయం పెంచుకోవాలి. ఆ సంపదనే ప్రజలకు పంచాలి. సంపద సృష్టి చేతనైన నాయకుడికే పథకాలు అమలు చేసే సామర్థ్యం ఉంటుందని ఆర్థిక

### ఉచితాలకు నిధులెలా....

నిపుణులు చెబుతున్నారు. ఐదేళ్ల కిందట లక్ష రూపాయల ఆదాయం ఉంటే.. ఇప్పుడు లక్షన్నర ఉండాలి. అలా ఉంటే జీతం పెరిగినట్లుగా కాదు. ద్రవ్యోల్బణంకు తగ్గట్లుగా ఆదాయం సమాన స్థితికి చేరినట్లు. అంత కంటే ఎక్కువగా ఉంటే.. సంపదను సృష్టించుకున్నట్లు. చంద్రబాబు హయాంలో ఐదేళ్లలో ఏపీ ప్రభుత్వ పన్ను ఆదాయం రెట్టింపు అయిందని.. కానీ జగన్ ప్రభుత్వం ఉన్న నాలుగేళ్లలో ఇరవై ఐదు శాతం కూడా పెరగలేదని టీడీపీ నేతలు కొన్ని లెక్కలు సోషల్ మీడియాలో విడుదల చేశారు. అది చంద్రబాబు పాలనా సామర్థ్యమని చెబుతున్నారు. ఏ రాష్ట్రంలో అయినా ఆదాయం పెరగాలంటే వ్యాపార వ్యవహారాలు పెరగాలి. ఉదాహరణకు ప్రభుత్వం ఒక్క ఏడాదిలో రూ. లక్ష కోట్లు ఇన్ ఫ్రా మీద ఖర్చు పెడితే నేరుగా పన్నుల రూపంలో కనీసం నలభై శాతం అంటే నలభై వేల కోట్లు ప్రభుత్వానికే వస్తాయి. అంటే నికరంగా ప్రభుత్వం పెట్టే ఖర్చు అరవై వేల కోట్లే ఉంటుంది. అదే లక్ష కోట్లు.. బటన్ నొక్కి అకౌంట్లలో వేస్తే.. రూపాయి కూడా రాదు. ఒక వేళ ఆ డబ్బుతో లబ్దిదారులు మద్యంతాగితే అంత కంటే ఎక్కువే వస్తుంది. కానీ ఇలాంటి పథకం వల్ల అటు తీసుకున్న వారికి.. లఇటు ఖర్చు పెట్టుకున్న వారికీ అసంతృప్తే ఉంటుంది. అదుకే ఏపీలో వ్యాపార వ్యవహారాలు పెరిగితే ఆటోమేటిక్ గా ఆదాయం పెరుగుతుందని అంచనా. ఇదే అంశాన్ని టీడీపీ హైలెట్ చేస్తోంది. చంద్రబాబు ఇచ్చే పథకాలు అమలు చేయడానికి ఆయనకు సంపద సృష్టి అనే మార్గం ఉందని.. వాదిస్తున్నారు. చంద్రబాబు తన సహజ శైలికి భిన్నంగా వెళ్లలేదని.. గతంలోనూ పథకాలు పెట్టారని గుర్తు చేస్తున్నారు. మొత్తంగా చంద్రబాబు ప్రకటించిన ఆరు భవిష్యత్ గ్యారంటీ పథకాలు ప్రజల్లో చర్చకు కారణం అవుతున్నాయి. ఓ రాజకీయ పార్టీకి కావాల్సింది కూడా ఇదే.

## పేదలు వర్సెస్ పెత్తందార్లు

ఒంగోలు, మే 31,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ ఈ మధ్య కాలంలో కొత్త నినాదం ఎత్తుకున్నారు. పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం అంటున్నారు. క్లాస్ వార్ లో ఎవరు ఎవరివైపు ఉంటారో తేల్చుకోవాలని పదే పదే చెబుతున్నారు. ఈ డైలాగు పేదలను ఆకట్టుకునేందుకే కావచ్చు. కానీ పెత్తందార్లు కూడా హర్ట్ అయ్యే అవకాశం లేకపోలేదు. నిజానికి పేదలందరూ గంపగుత్తగా ఓట్లేసే అవకాశాలు తక్కువ. మెజారిటీ ఓట్లు దక్కవచ్చు. లేకుంటే అదీ లేదు. ఎందుకంటే ప్రస్తుత ఎన్నికలు మద్యం, డబ్బుతో పాటు కులం కూడా పనిచేస్తాయనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఇప్పటికే పథకాలను పేదలకు ఇస్తూ జగన్ ప్రజా ధనాన్ని పప్పు బెల్లాలుగా మార్చారన్న కామెంట్స్ కొన్ని వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ప్రధానంగా రెడ్డి సామాజికవర్గంలో పదవులు దక్కక అనేక మంది అసంతృప్తి, అసహనంతో ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పేరిట నామినేటెడ్ పదవులను పంచుతుండటం, నామినేటెడ్ కాంట్రాక్టు పనులను కూడా వారితో పాటు మహిళలకు అప్పగిస్తుండటంతో ఒకింత ఆగ్రహంతో పెద్దరెడ్లంతా ఉన్నారు. మొన్న తిరుగుబాటు చేసిన ముగ్గురిలో ఇద్దరు రెడ్లే కావడం ఇందుకు ఉదాహరణగా కొందరు చెబుతున్నారు. అయితే పోలింగ్ రోజు పేదలే పోలింగ్ బూత్ల వద్దకు వస్తారని, పెత్తందారులు ఎవరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పెద్దగా ఆసక్తి చూపరన్న కారణంతోనే జగన్ ఈ నినాదాన్ని ఎత్తుకున్నారని వైసీపీ నేతలే చెబుతున్నారు. అయితే రెడ్డి సామాజికవర్గంతో పాటు మరి కొన్ని వర్గాలు కూడా జగన్ వ్యవహార శైలిని తప్పుపడుతున్నారు. వారు బహిరంగంగా మాట్లాడకపోయినప్పటికీ, వివిధ రూపాల్లో వారు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా కూడా జగన్ తీరును కొందరు అభ్యంతర పెడుతూ పోస్టులు పెడుతున్నారు. అభివృద్ధిని పక్కన పెట్టి కేవలం జగన్ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకోవడం కోసమే పాకులాడుతున్నారన్న పోస్టులు ఇటీవల కాలంలో ఎక్కువగా కనపడుతున్నాయి. ప్రధానంగా బ్రాహ్మణ, వైశ్య, రెడ్డి, కమ్మ, కాపు, క్షత్రియ సామాజికవర్గం నుంచి జగన్ కు కొంత వ్యతిరేకత కనపడుతుంది. అయితే ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందన్నది మాత్రం ఇంకా స్పష్టంగా తెలియకున్నా కొంత వ్యతిరేకత అయితే ఉందన్న అంచనా వినపడుతుంది. ఇక ఉద్యోగ వర్గాలు కూడా తమకు జీతాలను సకాలంలో చెల్లించకుండా పథకాలకు పంచిపెడుతున్నారన్న అసంతృప్తిలో ఉన్నారు. జీతాలను ఒకటోతేదీన చెల్లించకపోవడం, రావాల్సిన ఆర్థిక ప్రయోజనాల విషయంలో ఈ ప్రభుత్వం సక్రమంగా స్పందించకపోవడంతో ఇప్పటికే ఉద్యోగస్థులు ఉద్యమ బాట పట్టారు. మరోవైపు ఏసీబీ దాడులు సయితం వారికి ఇబ్బందికరంగా మారాయి. వాలంటీర్ల వ్యవస్థతోనూ కొన్ని శాఖల ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా రెవెన్యూ, ఉపాధ్యాయ వర్గాలు మాత్రం జగన్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నాయన్నది పలు సందర్భాల్లో వ్యక్తమవుతుంది. దీంతో ఈసారి పేదల ఓట్లు ఎటు? అన్న టాపిక్ అయితే మాత్రం ఏపీ పాలిటిక్స్లో జోరుగా నడుస్తుంది. మరో వైపుమచిలీపట్నంలో కూడా పోటాపోటీగా జనసేన, వైసీపీ ఫ్లెక్సీలు కనిపిస్తున్నాయి. చంద్రబాబు, లోకేశ్ ల పల్లకీని పవన్ కల్యాణ్, ఇతరులు మోస్తున్నట్లుగా వైసీపీ ఫ్లెక్సీలు వెలిశాయి. వీటికి పోటీగా జగన్ను పల్లకీలో మోస్తున్న అధికారులు, రాజకీయ పార్టీల నాయకులతో భారీ ఫ్లెక్సీలను జన సైనికులు పెట్టారు. కోనేరు సెంటర్, బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన బ్యానర్లను అధికారులు, పోలీసులు తొలగించారు. అయితే వైసీపీ బ్యానర్లను మాత్రం అధికారులు టచ్ చేయలేదు. మున్సిపాలిటీ సిబ్బంది తీరుపై జనసేన కార్యకర్తలు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జన సైనికులకు, మున్సిపల్ అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులను అడ్డం పెట్టుకుని వైసీపీ నీచ రాజకీయాలు చేస్తుందని జనసైనికులు ఆరోపిస్తున్నారు. అనకాపల్లి జిల్లాలో కూడా వైసీపీ, జనసేన ఫ్లెక్సీ వార్ నడుస్తోంది. మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రాతినిధ్యం వహిస్తున్న అనకాపల్లిలో వైసీపీ, జనసేన పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటుచేస్తున్నాయి. పవన్ కల్యాణ్కు వ్యతిరేకంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ పేరుతో బ్యానర్లు వెలిశాయి.

## 14 వేల మందికి ఫ్రీ ఎడ్యుకేషన్

విజయవాడ, మే 31,రైట్ టూ ఎడ్యుకేషన్ పథకం కింద ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో 14వేల మంది చిన్నారులకు ఉచితంగా ఒకటో తరగతిలో అడ్మిషన్లు కల్పించారు. మే 30వ తేదీలోగా విద్యార్థులు అడ్మిషన్లు ఖరారు చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.:ఉచిత విద్య పథకంలో విద్యార్థులు చేరడానికి గడువును పెంచుతున్నట్లు ఏపీ విద్యా శాఖ ప్రకటించింది. ఉచిత నిర్బంద విద్యాహక్కు చట్టం సెక్షన్12(1) (అ) ప్రకారం 2023-2024 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25శాతం సీట్లను పేదలకు కేటాయించాల్సి ఉంది. ఎః/ఎఊఇ/ అబాఇ/ఆబిజీబివ సిలబస్ అమలు చేస్తున్న పాఠశాలలలో 1 వ తరగతిలో ఎంపికైన విద్యార్థులు బడిలో చేరేందుకు గడువు పెంచినట్లు పాఠశాల విద్య కమిషనర్ స్.సురేష్ కుమార్ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగ పరచుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆర్జేడీలకు, డీఈవోలకు కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ గారు ఆదేశాలు జారీ చేశారు. ఉచిత నిర్బంద విద్యాహక్కు చట్టం సెక్షన్12(1) (అ) ప్రకారం 2023-2024 విద్యా సంవత్సరం లో అన్ని రకాల బడుల్లో అడ్మిషన్లు కేటాయించారు. మొదటి విడత ఫేజ్1లో అడ్మిషన్ కేటాయించని పిల్లలతో పాటు రెండవ విడతలో దరఖాస్తు చేసుకున్న పిల్లలకు లాటరీ ద్వారా 14192 మంది విద్యార్ధులను ఉచిత నిర్బంధ విద్య పథకానికి ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్ధుల జాబితా లను, వారికి కేటాయించిన పాఠశాలల వివరాలను జిల్లాల వారీగా జిల్లా విద్యాశాఖాధికారులు మరియు అడిషల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, సమగ్ర శిక్ష, ఆర్జేడీలకు పంపారు. ఎంపికైన విద్యార్థుల తల్లి తండ్రులకు, వారికి కేటాయించన పాఠశాలల వివరాలు, ఇతర సమాచారాన్ని తెలియచేశారు. జిల్లా విద్యాశాఖాధికారులు మరియు అడిషల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, సమగ్ర శిక్ష కార్యాలయాల ద్వారా , విద్యార్థులకు కేటాయించిన పాఠశాలల్లో 28వ తేదీలోగా చేరాలని సూచించారు. ఆ గడువును మరో రెండ్రోజులు పెంచుతూ పాఠశాలవిద్యా శాఖ ఆదేశాలు జారీ చేసింది. రైట్ టూఎడ్యుకేషన్ కింద అడ్మిషన్లు పొందిన వారు జూన్ 30వ తేదీలోగా వారికి కేటాయించిన పాఠశాలల్లో అడ్మిషన్లు పొందాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.

## 12 ఏళ్లు దాటితే... నో ఎంట్రీ

తిరుమల, మే 31, 12 ఏళ్లు దాటిన వాహనాలను తిరుమల ఘాట్ రోడ్డుపైకి అనుమతించకూడదని టీటీడీ నిర్ణయించింది. తిరుమల ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు గాను టీటీడీ నిర్ణయం తీసుకుంది. గత వారం రోజుల వ్యవధిలో రెండు ప్రమాదాలు జరిగాయి. ఈ నెల 24న 28వ మలుపు వద్ద ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణీకులు గాయపడ్డారు. ఈ ఈ నెల 29న తిరుమల ఘాట్ రోడ్డు ఆరో మలుపు వద్ద ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 15 మంది కర్ణాటక రాష్ట్రానికి చెందిన భక్తులు గాయపడ్డారు. తిరుమల ఘాట్ రోడ్డులో వరుస ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఘాట్ రోడ్డులో వాహనాల పర్యవేక్షణకు పోలీస్, విజిలెన్స్ , ట్రాన్స్ పోర్టు, విభాగాలతో ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేసింది టీటీడీ. మరో వైపు 12 ఏళ్లకు పైబడిన వాహనాలను తిరుమల ఘాట్ రోడ్డులో వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని టీటీడీ నిర్ణయం తీసుకుంది. సెల్ ఫోన్ డ్రైవింగ్ , వేగంగా వాహనాలు నడపడం, నిద్రలేమి , ఫిట్ నెస్ లేని వాహనాలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు గుర్తించారు.

# ఇంట్లోనే ఇలాంటి వ్యాయామాలు చేస్తూ.. మీ భుజాలను బలంగా మార్చుకోండి...



మనలో చాలా మంది కొన్ని సందర్భాల్లో భుజాలు బిగుతుగా మారిపోతూ ఉంటాయి. ముఖ్యంగా రాత్రంతా ఒకేవైపు పడుకోవడం వల్ల లేదా ఒక భుజం మీద ఒత్తిడి పడటం వల్ల ఉదయాన్నే నిద్ర లేచిన వెంటనే భుజాలు కాస్త నొప్పిగా అనిపిస్తాయి.ఇలాంటి సమయంలో రోజువారీ పనులను చేసుకోవడం చాలా కష్టంగా మారుతుంది. ఇలా భుజాల నొప్పి కలిగితే, వైద్య భాషలో దీన్ని క్యాప్సులిటిస్ అంటారు. ఈ కారణంగా భుజాలు చాలా కాలం పాటు బిగుతుగా మారిపోతూ ఉంటాయి.అప్పుడు చాలా అసౌకర్యంగా ఉంటుంది. ఈ సందర్భంగా భుజాల నొప్పిని తగ్గించేందుకు, భుజాలు మరింత బలంగా మారేందుకు ఇంట్లోనే కొన్ని వ్యాయామాలను చేస్తే చాలు. మీ భుజాలు చాలా ఫ్రీగా మారిపోతాయి. ఈ నేపథ్యంలో కొన్ని సులభమైన భుజాల సాగతీత వ్యాయామాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం...ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ ఆహారాలు తింటే విషం... జాగ్రత్త...!!మోచేయిని పట్టుకుని..× ఎల్బో గ్రాబ్ స్ట్రెచ్ ఇది అత్యంత సాధారణ స్ట్రెచింగ్ వ్యాయామాలలో ఒకటి.× ఈ వ్యాయామం చేయడం వల్ల భుజం మరియు చేతి కండరాల బలాన్ని పెంచడంలో సహాయపడుతుంది. ఇప్పుడు ఎల్బో గ్రాబ్ లేదా క్రాస్ బాడీ స్ట్రెచ్ ఎలా చేయాలో చూడండి.× మీ కుడి చేతిని మోచేయి వద్ద పట్టుకుని, సాగదీయడానికి మీ ఎడమ చేతిని ఉపయోగించండి.× కొన్ని సెకన్ల పాటు ఇదే స్థితిలో ఉంచండి. మరోవైపు నుండి పస్త చేయండి. మీ బాడీ యొక్క వశ్యతను పెంచేందుకు, ఈ సాగతీతను కనీసం 4-5 సార్లు చేయాలి.రిలాక్స్ ప్లేసులో..భుజానికి సంబంధించిన ఎముకలలో వశ్యతను పెంచడానికి లోలకాన్ని సాగదీయడం మరో సులభమైన వ్యాయామం. ఇది చేయడానికి ఎలాంటి పరికరాలు అవసరం లేదు. మీకు వెన్నునొప్పి సమస్యలు లేనంత వరకు కొత్త వారు మరియు అన్ని రకాల వయసుల వారు దీన్ని ఫాలో అవ్వొచ్చు. ఈ సందర్భంగా లోలకం కదలికను ఎలా చేయాలో ఇక్కడ చూడండి.ముందుగా టేబుల్ పక్కన నిటారుగా నిలబడండి లేదా కుర్చీని పట్టుకోండి.మీ ఎడమ చేతిని టేబుల్ పై ఉంచి ముందుకు బెండ్ అవ్వండి.× మీ కుడి చేతిని తీసుకొని రిలాక్స్ ప్లేసులో ఉంచండి× ఇప్పుడు మీ కుడి చేతిని లోలకం వలె వృత్తాకార కదలికలో కదిలించండి. ఇలా 3-4సార్లు తిప్పండి. అనంతరం మీ చేతి స్థానాన్ని మార్చండి. ఈ వ్యాయామాన్ని 3-4 సెట్లలో రిపీట్ చేయండి.టవల్ సాగదీయడం..టవల్ సాగదీయడం..ఈ ఫొటోలో చూపిస్తున్నట్టుగా చేయడానికి, మీకు ఒక టవల్ అవసరం. అయితే ఇది డబుల్ ఆకారంలో ఉండే ఏదైనా ఫ్యాబ్రిక్ తో భర్తీ చేయబడుతుంది. ఈ సందర్భంగా టవల్ ను సాగదీస్తూ భుజాలను ఎలా బలంగా మార్చుకోవాలో తెలుసుకోండి.ముందుగా మీ రెండు చేతులతో టవల్ లేదా ఏదైనా ఒక గుడ్డను తీసుకుని, దాని వెనుక దీన్ని సాగదీసేందుకు మీరు రెండు స్థానాల మధ్య మారాల్సి ఉంటుంది. మొదటి స్థానం ఎడమ చేత్తో మరియు మీ నడుముపై కుడి చేత్తో మీ వెనుక టవల్ ను ఉంచాలి. ఈ స్థానం టవల్ తో స్లాంట్ లైన్ ను ఏర్పరుస్తుంది.ఆ తర్వాత స్థానాన్ని మార్చండి. అలా 3-5సెట్లలో 10 సార్లు ఒక వైపు నుండి మరొకవైపుకు ఈ సాగతీతను రిపీట్ చేయండి.బార్ లిఫ్ట్..గుతుగా ఉండే మీ భుజాలను సాగదీయడం చాలా సులభం. ఇందుకోసం కొన్ని సాధారణ సాధనాలు అవసరం. ఈ వ్యాయామం కోసం కొంత బరువు ఉండే పట్టీ అవసరం. అయితే ఇది ఒక సాధారణ కర్రతో లేదా కర్ర ఆకారంలో ఉండే దాన్ని ఏదైనా పట్టుకోగలిగే దేనితోనైనా చేయొచ్చు. అదెలా చేయాలో ఇప్పుడు చూడండి.నేరుగా నేలమీద పడుకోండి. మీ భుజాలకు సమాన దూరంలో మీ రెండు చేతులతో బార్ లేదా కర్రను పట్టుకోండి. ఈ వ్యాయామం రెండు భంగిమల నుండి మారడం అవసరం. మొదటి భంగిమలో, మీరు బార్ రేటింగును మీ తొడల ద్వారా పట్టుకుని, ఆపై నెమ్మదిగా పైకి లేపి మీ తలపైకి తీసుకురండి. మీ చేతులు ఎంత దూరం వెళ్తే.. అంత దూరం వరకు చేయండి. ఈ వ్యాయామం మధ్య క్రమంగా 10 సార్లు మారండి. ఈ సాగతీతను 4-5సెట్లలో రిపీట్ చేయండి.వీటితో పాటు నిపుణులు సూచించిన కొన్ని రకాల స్ట్రెచింగ్స్ చేయడం వల్ల కీళ్లు మరియు కండరాలకు మంచి రిలాక్సేషన్ లభిస్తుంది. తీవ్రమైన నొప్పి ఉన్నవారు మాత్రం దయచేసి డాక్టర్ ను సంప్రదించాలి. ఇది కాకుండా, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం కూడా మీ కీళ్ల బలాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

# మాంసాహారం కంటే ఈ పప్పుధాన్యాల్లో ప్రొటీన్లు ఎక్కువగా ఉండొచ్చు... దృఢమైన శరీరానికి ఇవి చాలు!



భారతదేశంలోని ప్రధాన ఆహారాలలో పప్పులు ఒకటి. దీన్ని అన్నం, రొట్టె లేదా సాంబారుతో తినవచ్చు. ఇది మాత్రమే కాదు, అనేక రకాల పప్పులు ఉన్నాయి కాబట్టి మీరు ప్రతిరోజూ కొత్తదాన్ని ప్రయత్నించవచ్చు. చిక్కుళ్ళు ప్రోటీన్లు, విటమిన్లు మరియు ఖనిజాలతో సమృద్ధిగా ఉంటాయి, వాటిని మీ రోజువారీ ఆహారంలో చేర్చడానికి ఆరోగ్యకరమైన ఆహారంగా మారుస్తుంది.బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి పప్పు తినడం చాలా ప్రభావవంతంగా ఉంటుంది. మీ ఆహారంలో పప్పుధాన్యాలతో సహా ప్రోటీన్లు అధికంగా ఉన్నందున, ఇవి మిమ్మల్ని చాలా కాలం పాటు నిండుగా ఉంచుతుంది. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలు కండరాలను బలోపేతం చేయడానికి మరియు కండరాలను సరిచేయడానికి సహాయపడతాయి. మీరు అనుకున్నదానికంటే ఎక్కువ ప్రోటీన్ ఉన్న 6 రకాల కాయధాన్యాలు ఇక్కడ ఉన్నాయి.నల్ల మినుములుపప్పులు ప్రోటీన్ మరియు విటమిన్ బి యొక్క గొప్ప వనరులలో ఒకటి. చిక్కుళ్ళు తక్కువ కొవ్వును కలిగి ఉంటాయి మరియు కేలరీలు, ఐరన్, ఫోలిక్ యాసిడ్, కాల్షియం, మెగ్నీషియం మరియు పొటాషియం సమృద్ధిగా ఉంటాయి. కాయధాన్యాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది, గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది, శక్తి స్థాయిలను పెంచుతుంది, ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు నాడీ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అరకప్పు పప్పులో 12 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది.ఇంట్లోనే ఇలాంటి వ్యాయామాలు చేస్తూ.. మీ భుజాలను బలంగా మార్చుకోండి...ఇంట్లోనే ఇలాంటి వ్యాయామాలు చేస్తూ.. మీ భుజాలను బలంగా మార్చుకోండి...సుండల్ప్రోటీన్ మరియు ఫైబర్ అధికంగా ఉండే టొమాటోలు మీ ఆరోగ్యాన్ని అనేక విధాలుగా మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఒక కప్పు టోస్ట్ మీకు తగినంత ప్రోటీన్, ఐరన్, కాల్షియం మరియు పొటాషియం అందిస్తుంది. కాయధాన్యాలు గుండె మరియు మధుమేహానికి అనువైనవి. ఇది మీ రక్తపోటును నియంత్రించడంలో ప్రయోజనకరంగా ఉంటుంది మరియు ఎర్ర రక్త కణాల ఏర్పాటులో సహాయపడుతుంది.ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ ఆహారాలు తింటే విషం... జాగ్రత్త...!!ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ ఆహారాలు తింటే విషం... జాగ్రత్త...!!కందిపప్పు (ఎరుపు పప్పు)

అనేక ఉత్తర భారత రాష్ట్రాల్లో ఎర్ర కందిపప్పు లేదా పప్పు ప్రధాన ఆహారం. దీనిని సాధారణంగా అన్నంతో లేదా ఆరోగ్యకరమైన చిరుతిండిగా తింటారు. మీరు పప్పును పొట్టుతో లేదా లేకుండా తినవచ్చు, రెండు రకాల పప్పులు రుచికరమైనవి. పప్పులో ఐరన్, ప్రొటీన్, ఫైబర్, విటమిన్ సి, బి6, బి2, ఫోలిక్ యాసిడ్, కాల్షియం, జింక్ మరియు మెగ్నీషియం ఎక్కువగా ఉంటాయి. అర కప్పు కందిపప్పు మీకు 9 గ్రాముల ప్రోటీన్‌ను అందిస్తాయి.బరువు తగ్గాలనుకుంటున్నారా? ఐతే ఈ 5 పండ్లను మీకు తెలియకుండా తినకండి...!బరువు తగ్గాలనుకుంటున్నారా? ఐతే ఈ 5 పండ్లను మీకు తెలియకుండా తినకండి...!శెనగ పప్పు పప్పులు భారతీయ వంటకాలలో



మరొక ప్రధానమైనవి లేదా సాధారణంగా బియ్యంతో కలిపి ఉంటాయి. ఈ రకమైన కాయధాన్యాలు ప్రోటీన్ మరియు ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్ల యొక్క అద్భుతమైన మూలం. ఫైబర్, ఫోలిక్ యాసిడ్, ఐరన్ మరియు క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇలా రోజూ తింటే ప్రొటీన్లు పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు మరియు గుండె జబ్బులకు పప్పు చాలా మంచిది. ఫోలిక్ యాసిడ్ అధికంగా ఉన్నందున ఇది గర్భధారణ సమయంలో బాగా సిఫార్సు చేయబడింది. 100 గ్రాముల పప్పులో 22 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది.అల్ఫాల్ఫాఆల్గే ప్రోటీన్ యొక్క మంచి మూలం మాత్రమే కాదు, ఫైబర్ యొక్క గొప్ప మూలం కూడా. ప్రొటీన్ మరియు పీచు రెండూ మిమ్మల్ని ఎక్కువ కాలం నిండుగా ఉంచడానికి ముఖ్యమైనవి. ఒక కప్పు పప్పులో 14 గ్రాముల ప్రోటీన్ మరియు 15 గ్రాముల ఫైబర్ ఉంటుంది.పెసళ్ళు ఆకుపచ్చ పెసళ్ళు ప్రాథమికంగా మూంగ్ పప్పు, ఇది ఆకుపచ్చ పొట్టుతో కప్పబడి ఉంటుంది. ఈ పప్పు ప్రతి అరకప్పుకు 9 గ్రాముల ప్రొటీన్‌ను అందిస్తుంది. గ్రీన్ బీన్స్ కూడా ఇనుము యొక్క శక్తివంతమైన మూలం, మరియు మహిళలు సాధారణంగా ఋతు చక్రంలో కోల్పోయిన ఇనుమును భర్తీ చేయడానికి ఆకుపచ్చ బీన్స్ తినవచ్చు. ఇందులో అరటిపండ్ల కంటే ఎక్కువ పొటాషియం ఉంటుంది.



# ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ ఆహారాలు తింటే విషం... జాగ్రత్త...!!

అల్పాహారం చాలా ముఖ్యమైన భోజనం - ఇది మీ రోజును తయారు చేయవచ్చు లేదా విచ్ఛిన్నం చేయవచ్చు. కానీ చాలా మంది బ్రేక్ ఫాస్ట్ మానేసి బ్రేక్ ఫాస్ట్ తీసుకోవడంలో తప్పులు చేస్తుంటారు. మనం కొన్ని ఆహారాలను ముఖ్యంగా ఖాళీ కడుపుతో తినకూడదు. అలా తింటే విషం తిన్నట్లే.ఖాళీ కడుపుతో బ్రేక్‌ఫాస్ట్‌లో ఏయే ఆహారాలు తినకూడదో ఇప్పుడు చూద్దాం. ఇది చదివిన తర్వాత, ఇకపై మీ అల్పాహారంలో ఆ ఆహారాలను చేర్చవద్దు.టొమాటోఖాళీ కడుపుతో టమోటాలు తీసుకోవడం చాలా ప్రమాదకరమైనది. చాలా మంది ఉదయం పూట డైట్ చేస్తూనే సలాడ్స్ తింటారు. సలాడ్ తయారుచేసేటప్పుడు సలాడ్‌లో టమోటాలు జోడించవద్దు. ఉదయం పూట ఖాళీ కడుపుతో టమోటాలు తీసుకుంటే గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. కాబట్టి మీ అల్పాహారంలో టొమాటోలను చేర్చుకోవడం మానుకోండి. అది కూడా జులైలో ఉదయాన్నే ఖాళీ కడుపుతో టొమాటోలు తాగడం వల్ల రాళ్ల ముప్పు పెరుగుతుంది.ఇంట్లోనే ఇలాంటి వ్యాయామాలు చేస్తూ.. మీ భుజాలను బలంగా మార్చుకోండి...ఇంట్లోనే ఇలాంటి వ్యాయామాలు చేస్తూ.. మీ భుజాలను బలంగా మార్చుకోండి...స్వీట్ పొటాటోస్వీట్ పొటాటో దుంప జాతికి చెందినది. ఇది అద్భుతమైన తీపి రుచితో శీతాకాలపు కూరగాయ. ఈ దీన్నీ త్వరగా తినడం అలవాటు. అయితే స్వీట్ పొటాటో ఎంత ఆరోగ్యకరం అయినా, ఉదయం పూట ఖాళీ కడుపుతో తినకూడదు. దీనికి కారణం ఇందులోని టానిన్లు మరియు పెక్టిన్, ఇది గ్యాస్ట్రోఇంటెస్టినల్ అప్సెట్, యాసిడ్ స్రావం మరియు గుండెల్లో మంటను కలిగిస్తుంది. కాబట్టి మీ అల్పాహారంలో స్వీట్ పొటాటోను జోడించడం మానుకోండి.మాంసాహారం కంటే ఈ పప్పుధాన్యాల్లో ప్రొటీన్లు ఎక్కువగా ఉండొచ్చు... దృఢమైన శరీరానికి ఇవి చాలు!మాంసాహారం కంటే ఈ పప్పుధాన్యాల్లో ప్రొటీన్లు ఎక్కువగా ఉండొచ్చు... దృఢమైన శరీరానికి ఇవి చాలు!అరటితో పాలుఅరటిపండుతో పాలు తాగడం ఆరోగ్యకరం. అరటిపండును పాలతో కలిపి తింటే శరీరానికి శక్తి వస్తుంది. ఈ కారణంగా చాలా మంది అల్పాహారం సమయంలో పాలతో అరటిపండ్లు తింటారు. కానీ మీరు అరటిపండ్లను రోజూ పాలు తాగేవారైతే, జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే ఈ రెండింటినీ కలిపి ఖాళీ కడుపుతో తీసుకుంటే పొట్ట సమస్యలు వస్తాయి. అల్పాహారంగా అరటిపండు పాలు తినే వ్యక్తులు కడుపు నొప్పి మరియు మలబద్ధకం అనుభవించవచ్చు. ఎందుకంటే అరటిపండ్లను పాలతో కలిపి ఖాళీ కడుపుతో తింటే అందులోని మెగ్నీషియం రెట్టింపు అయి మలబద్ధకాన్ని కలిగిస్తుంది. కావాలనుకుంటే అరటిపండ్లు మరియు పాలు తినే ముందు బ్రెడ్ తినండి.ప్రాణాపాయకరమైన స్ట్రోక్ వచ్చే ముందు ఎలాంటి లక్షణాలు ఉంటాయో తెలుసా?ప్రాణాపాయకరమైన స్ట్రోక్ వచ్చే ముందు ఎలాంటి లక్షణాలు ఉంటాయో తెలుసా?ఆమ్ల ఫలాలుచాలా మంది అల్పాహారంగా పండ్లు తినడానికి ఇష్టపడతారు. ఎందుకంటే పండు తినడం వల్ల శరీర బరువు పెరగదు మరియు శరీరానికి కావాల్సిన అన్ని పోషకాలు అందుతాయి. కానీ ఖాళీ కడుపుతో తినడం మానుకోండి. సిట్రస్ పండ్లు, ముఖ్యంగా పుల్లని పండ్లు, ఖాళీ కడుపుతో తినకూడదు. ఎందుకంటే ఇవి ఎసిడిటీ సమస్యను కలిగిస్తాయి. మీకు కావాలంటే, మీరు బ్రెడ్ తిన్న తర్వాత సిట్రస్ పండ్లను తినవచ్చు.మసాలా ఆహారాలుఖాళీ కడుపుతో స్పైసీ ఫుడ్స్ ఎప్పుడూ తినకండి. ఎందుకంటే స్పైసీ ఫుడ్స్‌లోని మసాలాలు గుండెల్లో మంటను కలిగిస్తాయి. కాబట్టి అల్పాహారం సమయంలో ఎప్పుడూ స్పైసీ ఫుడ్స్ తీసుకోకండి.



# బరువు తగ్గాలనుకుంటున్నారా? ఐతే ఈ 5 పండ్లను మీకు తెలియకుండా తినకండి...!

బరువు తగ్గడం అనేది కోరుకున్న లక్ష్యాన్ని సాధించడానికి సహనం మరియు చాలా కష్టపడి పనిచేయడం అవసరం. దీని కోసం మీరు శారీరక శ్రమలో పాల్గొనాలి మరియు ముఖ్యంగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. చాలా మంది ఆరోగ్య నిపుణులు మీ ఆహారంలో ఫైబర్ మరియు ప్రొటీన్‌లను చేర్చుకోవాలని సిఫార్సు చేస్తున్నారు, తద్వారా మీరు ఎక్కువ కాలం సన్నగా ఉండగలరు, ఇది మీరు అతిగా తినకుండా నిరోధిస్తుంది.ఆరోగ్యకరమైన మార్గంలో బరువు తగ్గడానికి తృణధాన్యాలు, లీన్ మాంసాలు, గింజలు మరియు విత్తనాలు, తక్కువ కొవ్వు పాల ఉత్పత్తులు మరియు తాజా పండ్లు మరియు కూరగాయలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం మంచిది. అయితే మీరు బరువు తగ్గించే ప్రయాణంలో ఉన్నప్పుడు మీరు అన్ని పండ్లను తినలేరని మీకు తెలుసా? అవి ఆరోగ్యకరమైనవిగా పరిగణించబడుతున్నప్పటికీ, కొన్ని పండ్లు బరువు తగ్గడానికి సహాయపడే ఆహారాల జాబితాలో చేర్చబడలేదు, ప్రధానంగా అవి చక్కెరలో లేదా అధిక కేలరీలు కలిగి ఉంటాయి. ఈ పోస్ట్‌లో మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మీరు తినకూడని పండ్లను చూడవచ్చు.అవకాడోఅధిక క్యాలరీలు ఉన్న పండ్లను తక్కువగా తినండి. ఈ అధిక కేలరీల పండ్లలో ఒకటి వెన్న; ఈ 100 గ్రాముల పండులో దాదాపు 160 కేలరీలు ఉన్నాయని చెబుతారు. అవోకాడో ఆరోగ్యకరమైన కొవ్వులకు మంచి మూలం కాబట్టి, మీరు తినవలసిన దానికంటే ఎక్కువ తిన్నప్పుడు మీరు సులభంగా బరువు పెరుగుతారు. మీరు మీ ఆహారం నుండి పూర్తిగా తొలగించాలని దీని అర్థం కాదు, ఈ పండును మితంగా తినడం మంచిది.ఇంట్లోనే ఇలాంటి వ్యాయామాలు చేస్తూ.. మీ భుజాలను బలంగా మార్చుకోండి...ఇంట్లోనే ఇలాంటి వ్యాయామాలు చేస్తూ.. మీ భుజాలను బలంగా మార్చుకోండి...కొబ్బరికొబ్బరి నీరు ఆరోగ్యానికి మంచిదని భావించినప్పటికీ, కొబ్బరి మాంసం - కొబ్బరికాయల అడుగుభాగంలో ఉండే తెల్లటి, మెత్తని మాంసాన్ని ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే శరీర బరువు పెరుగుతుంది. ఇందులో కేలరీలు మరియు కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. కొబ్బరి రుచిలో తియ్యగా ఉంటుంది, అయితే బరువు తగ్గాలనుకునే వారు దీనికి దూరంగా ఉండాలి.మాంసాహారం కంటే ఈ పప్పుధాన్యాల్లో ప్రొటీన్లు ఎక్కువగా ఉండొచ్చు... దృఢమైన శరీరానికి ఇవి చాలు!మాంసాహారం కంటే ఈ పప్పుధాన్యాల్లో ప్రొటీన్లు ఎక్కువగా ఉండొచ్చు... దృఢమైన శరీరానికి ఇవి చాలు!ండిన పండ్లుప్రూనే, ద్రాక్ష మరియు మరెన్నో ఎండిన పండ్లలో నీటి కొరత కారణంగా కేలరీలు ఎక్కువగా ఉంటాయి. ద్రాక్షలో కంటే ఒక గ్రాము ద్రాక్షలో ఎక్కువ కేలరీలు ఉన్నాయని చెబుతారు. కాబట్టి ఒక కప్పు ద్రాక్షలో 500 కేలరీలు మరియు ఒక కప్పు ప్రూనేలో 450 కేలరీలు ఉంటాయి, ఇది మీరు ఆశించిన దానికంటే సులభంగా మీ బరువును పెంచుతుంది. డ్రైఫ్రూట్స్ తక్కువగా తినడం మంచిది.

ప్రాణాపాయకరమైన స్ట్రోక్ వచ్చే ముందు ఎలాంటి లక్షణాలు ఉంటాయో తెలుసా?ప్రాణాపాయకరమైన స్ట్రోక్ వచ్చే ముందు ఎలాంటి లక్షణాలు ఉంటాయో తెలుసా?అరటిపండుఅరటిపండ్లు చాలా ఆరోగ్యకరమైనవి, కానీ మీరు దీన్ని ఎక్కువగా తినకూడదు. అరటిపండ్లలో కేలరీలు అధికంగా ఉంటాయి మరియు సహజ చక్కెరలు అధికంగా ఉంటాయి. అరటిపండులో దాదాపు 150 కేలరీలు లేదా 37.5 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. కాబట్టి, మీరు రోజూ 2-3 అరటిపండ్లను తీసుకుంటే, అది బరువు పెరగడానికి దారితీస్తుంది. రోజుకు ఒక అరటిపండు తింటే మంచిది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్నందున, అరటిపండ్లు మితంగా తింటే ఆరోగ్యకరమైన చిరుతిండి.మామిడి పైనాపిల్ మరియు మామిడి వంటి ఉష్ణమండల పండ్లలో మీ బరువు తగ్గించే ప్రణాళికలకు ఆటంకం కలిగించే కేలరీలు దాగి ఉండవచ్చు. తియ్యదనం ఎక్కువగా ఉండే ఈ పండ్లకు దూరంగా ఉండటం మంచిది. ఈ పండ్లన్నీ ఆరోగ్యకరం మరియు మీరు వీటిని ఎప్పుడైనా తినడానికి భయపడాల్సిన అవసరం లేదు, కానీ వీటిని ఎక్కువగా తినడం వల్ల మీ బరువు తగ్గించే ప్రయాణం మందగిస్తుంది. ప్రాంత నియంత్రణకు కట్టుబడి ఆరోగ్యకరమైన మార్గంలో బరువు తగ్గడం ఉత్తమం.



# త్వరలో ఆస్పత్రిలో చేరనున్న ఎంఎస్ ధోనీ.. కారణం ఏంటంటే?



మహేంద్ర సింగ్ ధోనీ  41 ఏళ్ల వయసులోనూ చెన్నై సూపర్ కింగ్స్ (అూఐ)ను విజయవంతంగా ముందుండి నడిపించాడు. తన వ్యూహాలతో మేటి జట్లను సైతం మట్టికరిపించి సీఎస్కేకు ఐదో టైటిల్‌ను అందించాడు. మోకాలి గాయంతో బాధపడుతున్నా అన్ని మ్యాచ్‌ల్లో వికెట్ కీపింగ్ బాధ్యతలు చేపట్టడంతోపాటు జట్టుకు అవసరమైన సందర్భాల్లో బ్యాటింగ్‌కు దిగాడు.

మూడు నెలల నుంచి ఐపీఎల్‌తో తీరిక లేకుండా గడిపిన కెప్టెన్ కూల్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు. ధోనీ త్వరలోనే ముంబయిలోని కోకిలాబెన్ ఆస్పత్రిలో చేరి తన మోకాలి గాయానికి సంబంధించి పలు టెస్టులు చేయించుకుంటాడని తెలుస్తోంది. టెస్టులకు సంబంధించిన రిపోర్టులు వచ్చిన తర్వాత ధోనీ సర్జరీ చేయించుకుంటాడా లేదా అనే దానిపై క్లారిటీ వచ్చే అవకాశముంది. ఈ సీజన్‌లో చెపాక్ మైదానంలో సీఎస్కే చివరి లీగ్ మ్యాచ్ ముగిసిన అనంతరం ధోనీ మైదానం అంతా కలియతిరిగాడు. అభిమానుల వైపు సీఎస్కే జెర్సీలు విసిరాడు. ఈ క్రమంలో ధోనీ తన మోకాలికి ఓ క్యాప్ (మోకాలికి సపోర్ట్ కోసం వాడతారు) ధరించి కన్పించాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ మధ్య మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ ఓసారి ధోనీని మర్యాదపూర్వకంగా కలిశాడు. అప్పుడు కూడా మిస్టర్ కూల్ తన మోకాలికి క్యాప్ ధరించి కనిపించాడు. ఏది ఏమైనా గాయం నుంచి ధోనీ త్వరగా కోలుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఇక ఈ సీజన్‌తో ధోనీ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని ప్రచారం జరిగింది. అయితే, శరీరం సహకరిస్తే.. వచ్చే సీజన్‌కు అందుబాటులో ఉంటానని సూచనప్రాయంగా తెలిపాడు.

# సెల్ఫీ అడిగిన వ్యక్తినే పెళ్లాడనున్న స్టార్ ప్లేయర్..!

మాడ్రిడ్: స్పెయిన్ టెన్నిస్ స్టార్ మాజీ నంబర్‌వన్ గార్బైన్ ముగురుజ( వివాహ బంధంలోకి అడుగుపెడుతున్నారు. తన అభిమాని ఆర్థర్ బోర్జెస్(తో ఇటీవల నిశ్చితార్థం చేసుకున్నారు. దానికి సంబంధించిన ఫొటో ప్రస్తుతం నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. అనూహ్యంగా పరిచయమైన ఆర్థర్‌ను పెళ్లి చేసుకోబోతున్న ముగురుజా.. తన రెండేళ్ల ప్రేమ గురించి మీడియాతో మాట్లాడారు. 'అప్పుడు నేను యూఎస్ ఓపెన్ కోసం అమెరికాలో ఉన్నాను. పోటీకి ముందు నేను ప్రశాంతంగా ఉండటానికి ప్రయత్నిస్తున్నాను. నా హోటల్ సెంట్రల్ పార్క్‌కు దగ్గర్లో ఉంది. కొద్దిసేపు అలా నడిచొద్దామని బయటకువచ్చాను. అలా వెళుతున్నప్పుడే ఆర్థర్ కలిశాడు. నా వద్దకు వచ్చి సెల్ఫీ అడిగి, యూఎస్ ఓపెన్‌లో బాగా ఆడదని చెప్పాడు. ఆ తర్వాత కొద్దిసేపు అతడు నా మనసులో అలా ఉండిపోయాడు. భలే అందంగా ఉన్నాడే అని





అనుకున్నా. ఆ తర్వాత మేం చాలాసార్లు కలుసుకునేవాళ్లం. సెంట్రల్ పార్క్‌లో కలిసి నడిచేవాళ్లం. అతడికి టెన్నిస్‌తో ఏ సంబంధం లేదని, ఫ్యాషన్ రంగంలో పనిచేస్తున్నాడని తెలిసి అతడి పట్ల ఇష్టం మరింత పెరిగింది. తన ప్రేమను వ్యక్తం చేసిన సమయంలో నేను ఏదో ఆలోచిస్తున్నాను. తన ప్రపోజల్ వినగానే నాకు ఏడుపొచ్చేసింది. ఎలా స్పందించాలో అర్థం కాలేదు. ఒకవైపు ఏడుస్తూనే ఎస్ అని చెప్పేశా. ఆ క్షణం ఎంతో అందంగా అనిపించింది'అని 2021లో ఆర్థర్‌తో ఏర్పడిన పరిచయం, ఆ తర్వాత మొదలైన ప్రేమ బంధం గురించి వెల్లడించారు. 29 ఏళ్ల ముగురుజా రెండు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లను సొంతం చేసుకున్నారు. 2016లో ఫ్రెంచ్ ఓపెన్‌ను సొంతం చేసుకోగా, ఆ మరుసటి ఏడాదే వింబుల్డన్ చాంపియన్‌షిప్‌ను దక్కించుకున్నారు. ప్రస్తుతం ఆమె టెన్నిస్ నుంచి బ్రేక్ తీసుకున్నారు.

# ఒక్కో డాట్ బాల్‌కు 500 మొక్కలు.. మొత్తం ఎన్ని మొక్కలు నాటబోతున్నారంటే?




పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. కానీ, మనలో చాలామంది పర్యావరణం గురించి పట్టించుకోవడం లేదు. పట్టణీకరణ పేరుతో ఇష్టం వచ్చినట్లు చెట్లు నరికేస్తున్నారు. ఈ పరిస్థితిలో కాస్తయిన మార్పు రావాలనే ఉద్దేశంతో బీసీసీఐ (ఃఅఅఎ) వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఐపీఎల్ 2023 ప్లేఆఫ్స్ (ఖశ్రీజీఎనీటటబ)?లో ఒక్కో డాట్? బాల్?కు 500 చెట్లు నాటుతామని ప్రకటించింది. సోమవారం గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ (ఉ లబ అూఐ) మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌తో ఐపీఎల్-16 సీజన్ ముగిసింది. మరి ప్లేఆఫ్స్?లో ఎన్ని డాట్? బాల్స్? నమోదయ్యాయి?, ఎన్ని మొక్కలను నాటబోతున్నారో తెలుసుకుందాం. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన క్వాలిఫయర్-1లో 84 డాట్ బాల్స్ నమోదయ్యాయి. ముంబయి ఇండియన్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఇరుజట్ల బౌలర్లు కలిపి 96 డాట్ బాల్స్ వేశారు. గుజరాత్, ముంబయి మధ్య జరిగిన క్వాలిఫయర్-2లో 67 డాట్ బాల్స్ వేయగా.. చెన్నై, గుజరాత్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కేవలం 45 డాట్ బాల్స్ నమోదయ్యాయి. ఈ లెక్కన ప్లేఆఫ్స్‌లోని నాలుగు మ్యాచ్‌ల్లో మొత్తం 292 డాట్ బాల్స్ నమోదయ్యాయన్నమాట. అంటే 292ఌ500 లెక్కన బీసీసీఐ మొత్తం 1,46,000 మొక్కలు నాటనుంది. ఈ డాట్ బాల్స్‌లో సింహభాగం ఆకాశ్ మధ్వాల్, మహ్మద్ షమి, రషీద్‌ఖాన్, మతీశా పతిరనలదే. భారత క్రికెట్ బోర్డు చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తోంది. భవిష్యత్తులోనూ ఇలానే మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నారు. ఐపీఎల్ ఫైనల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఆఖరి బంతికి విజయం సాధించి ఐదో టైటిల్‌ను ముద్దాడిన సంగతి తెలిసిందే.

# యువకులు కాదు.. యమడేంజర్లు!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఎఖఒ) మెగా టోర్నీతో సీనియర్లు ఫామ్‌లోకి వస్తారు. యువ ఆటగాళ్లు తమ సత్తా ఏంటో ప్రపంచానికి చాటి చెబుతారు. ఇలాంటి వేదికను సరిగ్గా వినియోగించుకుంటే భవిష్యత్తులో జాతీయ జట్టులోకి తలుపులు తెరుచుకోవడం ఖాయం. మ్యాచ్ విజయాల్లో కీలక పాత్ర పోషించి మేం యువకులం కాదు.. యమ డేంజర్లమని నిరూపించుకున్నారు. ఇలా ఈ సీజన్‌లో తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్న యువ క్రికెటర్ల గురించి తెలుసుకుందాం..యశస్వి జైస్వాల్: ఈ సీజన్‌లో అద్భుతంగా ఆడిన యువ క్రికెటర్ల జాబితాలో తొలి పేరు అతడిదే. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత తక్కువ బంతుల్లో (13) హాఫ్ సెంచరీ సాధించిన బ్యాటర్‌గా అవతరించాడు. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ కూడా ఇతడే. 14 మ్యాచుల్లో 625 పరుగులు చేశాడు. ఇందులో ఒక శతకం కూడా ఉంది. అత్యధికంగా ఫోర్లు కొట్టిన బ్యాటర్ల జాబితాలో రెండో వ్యక్తి. అందుకే, ఈ లెఫ్ట్‌హ్యాండర్‌ను జాతీయ జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్లూ వచ్చాయి. అత్యధికంగా వెచ్చించి (రూ. 4 కోట్లు) దక్కించుకున్న అన్‌క్యాప్డ్ ప్లేయర్లలో యశస్వి ముందు వరుసలో ఉంటాడు. ఈసారి ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డు సొంతమైంది. రింకు సింగ్: ఒకే ఒక్క మ్యాచ్‌తో రింకు సింగ్ పేరు మారుమోగిపోయింది. గుజరాత్ టైటాన్స్‌పై చివరి ఓవర్‌లో ఐదు సిక్స్‌లతో కోల్‌కతాను గెలిపించాడు. ఆ తర్వాత మిడిలార్డర్‌లో కేకేఆర్‌కు కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ సీజన్‌లో 14 మ్యాచుల్లో 474 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగు అర్ధశతకాలు ఉన్నాయి.

# కోట్లు పెట్టి కొన్నా.. కొట్టింది కొందరే..











దాదాపు రెండు నెలలపాటు జరిగిన ఐపీఎల్ క్రికెట్ అభిమానులను ఎంతగానో అలరించింది. విజేతగా చెన్నై ఐదోసారి నిలిచి..ముంబయి రికార్డును సమం చేసింది. ఇక ఈ సీజన్‌లో రింకుసింగ్, యశస్వి జైస్వాల్ లాంటి ఆటగాళ్లు ఎలాంటి అంచనాలు లేకుండానే వచ్చి అద్భుత ప్రదర్శన చేయగా.. ఎన్నో ఆశలు పెట్టుకున్న మరికొందరు నిరాశ పరిచారు. మరి వేలంలో ఎంతో వెచ్చించి ఆయా జట్లు సొంతం చేసుకున్న ఆటగాళపరిస్థితి ఏంటి..సామ్ కరన్. నిరాశ పరిచాడు(రూ. 18.5 కోట్లు): ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఎక్కువ మొత్తానికి కొనుగోలు చేసిన ఆటగాడిగా సామ్ కరన్ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. పంజాబ్ జట్టు ఎంతో నమ్మకం పెట్టుకున్న ఈ ఆల్‌రౌండర్ తీవ్రంగా నిరాశపరిచాడనే చెప్పొచ్చు. మొత్తం 14 మ్యాచ్‌లు ఆడి 276 పరుగులు చేయగా.. అందులో ఒక్కటే అర్ధ శతకం ఉంది. ఇంక బంతితోనూ రాణించింది లేదు. మొత్తం 10 వికెట్లు తీయగా..ఇందులో అత్యుత్తమం 3/31. ఇక ధావన్ లేని సమయంలో పలు మ్యాచ్‌లకు కెప్టెన్‌గాను వ్యహవరించాడు. అయితే.. కష్ట సమయాల్లో జట్టును ఆదుకున్నదీ లేదు. పంజాబ్ ఈ సీజన్‌లో 6 విజయాలతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంతో సరిపెట్టుకుంది. కామెరూన్ గ్రీన్(. న్యాయం చేశాడు (రూ. 17.50 కోట్లు) :ఈ సీజన్‌లో అత్యధిక ధర పెట్టి గ్రీన్‌ను ముంబయి సొంతం చేసుకుంది. ఐపీఎల్‌లో అతడికిదే తొలి సీజన్ అయినప్పటికీ.. జట్టుకు న్యాయం చేశాడనే చెప్పొచ్చు. 16 మ్యాచ్‌లు ఆడి మొత్తం 452 పరుగులు చేసి.. ముంబయి తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్లలో మూడో స్థానంలో నిలిచాడు. ఇందులో ఒక శతకం, రెండు అర్ధ శతకాలు ఉన్నాయి. సన్‌రైజర్స్‌పై 47 బంతుల్లో అతడు శతకం చేసి అద్భుత విజయాన్ని అందించి జట్టును ప్లేఆఫ్స్ రేసులో నిలిపాడు. అయితే.. కీలకమైన క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లో మాత్రం పెద్దగా రాణించలేదు. ఈ ఆల్‌రౌండర్ బంతితోనూ 6 వికెట్లు తీసుకున్నాడు. బెన్‌స్టోక్స్(ఃవని ాబినీఎవబ).. ఆడింది లేదు..(రూ. 16.25 కోట్లు) :ఇంగ్లాండ్ జట్టుకు ప్రపంచకప్‌లు అందించిన బెన్‌స్టోక్స్ తమ జట్టుకు కలిసివస్తాడని చెన్నై భారీ మొత్తం వెచ్చించి కొనుగోలు చేసింది. అయితే..ఈ ఆల్‌రౌండర్ ఆడింది రెండు మ్యాచ్‌లే. చేసింది 15 పరుగులే. గాయం కారణంగా జట్టుకు దూరమై.. ఆ తర్వాత పూర్తిగా బెంచ్‌కే పరిమితమయ్యాడు. (రూ. 16 కోట్లు) :గతంలో పలు జట్లకు ఆడినా.. పెద్దగా ప్రభావం చూపని పూరన్ ఈ సీజన్‌లో లఖ్‌నవూ జట్టుకు మాత్రం రాణించాడనే చెప్పాలి. తన భారీ హిట్టింగ్‌తో అవసరమైన సమయంలో పరుగులు అందించాడు. ఇక బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో పూరన్ (62; 19 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్స్‌లు) చెలరేగాడు. 15 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. 172 స్ట్రైక్ రేట్‌తో జట్టులో ఎక్కువ పరుగులు చేసిన(358) మూడో ఆటగాడు ఇతడు. ఇందులో రెండు అర్ధ శతకాలు ఉన్నాయి. సెంచరీ తప్ప చేసిందేమీ లేదు.. హ్యారీ బ్రూక్(రూ. 13.25 కోట్లు) :సన్‌రైజర్స్ ఈ ఆటగాడిపై ఎన్నో ఆశలు పెట్టుకుంది. అయితే..బ్రూక్ మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. కోల్‌కతాపై సెంచరీ మినహా ఏ మ్యాచ్‌లోనూ రాణించలేదు. మొత్తం 11 మ్యాచ్‌ల్లో ఆడగా.. అతడు చేసిన శతకం పరుగులు తీసేస్తే..కొట్టింది 90 మాత్రమే. దీంతో అతడి ప్రదర్శన ఎలా సాగిందో అర్థమవుతుంది. మయాంక్ అగర్వాల్.. రాణించింది లేదు (రూ. 8.25 కోట్లు) :సన్‌రైజర్స్ వైఫల్యాలకు ప్రధాన కారణం టాప్ ఆర్డర్ విఫలమవడం. ఓపెనర్‌గా బరిలోకి దిగిన మయాంక్ పెద్దగా రాణించింది లేదు. లీగ్ చివరి మ్యాచ్‌లో ముంబయిపై 83 పరుగుల ప్రదర్శన తప్పితే.. ఎక్కడా ఆకట్టుకోలేదు. మొత్తం పది మ్యాచ్‌లు ఆడి 270 పరుగులు చేశాడు. శివమ్ మావి(ాష్ట్రతిలజీఎ ఓజీలతి).. ఆడే అవకాశమే రాలేదు (రూ. 6 కోట్లు) : గుజరాత్ టైటాన్స్ రూ. 6 కోట్లు వెచ్చించి శివమ్ మావిని తీసుకుంది. అయితే.. ఈ సీజన్‌లో ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు. జేసన్ హోల్డర్.. మెరవలేదు(ఏజీబనీని రూ. 5.75 కోట్లు) : ఈ ఆల్‌రౌండర్ రాజస్థాన్ జట్టు తరఫున పెద్దగా రాణించలేదు. 8 మ్యాచ్‌లు ఆడి నాలుగు వికెట్లు తీయగా..చేసిన పరుగులు 12 మాత్రమే. ముఖేశ్ కుమార్ (రూ. 5.50 కోట్లు) : ఈ దిల్లీ బౌలర్ పది మ్యాచ్‌లు ఆడి ఏడు వికెట్లు మాత్రమే తీశాడు. సన్‌రైజర్స్‌లో ఒకేఒక్కడు.. హెన్రిక్ క్లాసెన్(రూ. 5.25 కోట్లు) :సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో నిలకడగా రాణించిన బ్యాట్స్‌మన్ ఎవరైనా ఉన్నారంటే.. అది క్లాసెన్ మాత్రమే. మిగతా బ్యాటర్లందరూ విఫలమైనా..ఈ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ అద్భుతంగా రాణించాడు. మొత్తం 12 మ్యాచ్‌లు ఆడి 448 పరుగులు చేశాడు. ఇందులో ఒక శతకం, రెండు అర్ధ శతకాలు ఉన్నాయి. ఈ జట్టు తరఫున అత్యధిక పరుగులు చేసింది కూడా క్లాసనే.

# లాహోర్‌లో ఐసీసీ ఛైర్మన్.. ప్రపంచకప్‌లో పాక్ ఆడే అంశం ఓ కొలిక్కి వచ్చేనా..?

ఇంటర్నెట్ డెస్క్: బీసీసీఐ - పీసీబీ మధ్య ఆసియా కప్, వన్డే ప్రపంచకప్ పీటముడి ఇంకా కొనసాగుతోంది. తమ దేశంలో జరిగే ఆసియా కప్‌లో ఆడకపోతే..భారత్ వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్‌లో పాక్ పాల్గొనేది లేదని పీసీబీ (ఖఅః) ఛైర్మన్ నజామ్ సేథి స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అలా కాకుండా తమ మ్యాచ్‌లను భారత్‌లో (ఎవజీఎ ఎనిటతిజీ) కాకుండా ఇతర దేశాల్లో నిర్వహిస్తే తప్పకుండా పాల్గొంటామని నజామ్ ఓ ప్రతిపాదన చేసినట్లు వార్తలు వచ్చాయి. దీంతో రెండు మెగా టోర్నీల పరిస్థితి ఎలా ఉంటుందోనని క్రికెట్ అభిమానుల్లో సందేహం నెలకొంది. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఎఅఅ) ఛైర్మన్ గ్రెగ్ బార్క్లే, సీఈవో జెఫ్ అలార్డిక్ రంగలోకి దిగారు. ఎలాంటి కండీషన్ లేకుండా ప్రపంచకప్‌లో పాల్గొనేలా పాక్‌ను ఒప్పించేందుకు ఇప్పటికే లాహోర్‌కు చేరుకున్నట్లు మీడియాలో కథనాలు వచ్చాయి. భద్రతా కారణాలరీత్యా ప్రభుత్వం అనుమతి ఇవ్వనిపక్షంలో.. తమ మ్యాచ్‌లను తటస్థ వేదికల్లో నిర్వహించేలా ఐసీసీని అడుగుతామని నజామ్ తెలిపారు. ఈ క్రమంలో ఐసీసీ వర్గాలు మాత్రం విభిన్నంగా స్పందించాయి. "ఐసీసీ, బీసీసీఐ మాత్రం ఇలాంటి ప్రతిపాదలనలను అంగీకరించవు. అయితే, భారత్‌లో పాకిస్థాన్ ఆడితే టోర్నీ మొత్తం విజయవంతమవుతుంది. అందుకే, పాక్ నుంచి సరైన హామీ తీసుకోవడానికి ఐసీసీ అత్యున్నత కార్యవర్గం నడుం బిగించింది" అని పేర్కొన్నాయి. బీసీసీఐ, పీసీబీ మధ్య వారధిగా ఉండేందుకు ఐసీసీ అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని తెలిపాయి.






# సమంత 'చెన్నై స్టోరీస్'.. ఇది ఆ టైప్ సినిమా కాదు



ఇటీవల వచ్చిన ది కేరళ స్టోరీ మరియు అంతకు ముందు వచ్చిన ది కశ్మీర్ ఫైల్స్ సినిమాలు వివాదాస్పదం అయ్యి భారీ విజయాన్ని సొంతం చేసుకుని భారీ గా వసూళ్లను కూడా రాబట్టడం జరిగింది. ఇప్పుడు సమంత హీరోయిన్ గా 'చెన్నై స్టోరీస్' అనే సినిమా రాబోతుంది. ఆ సినిమా కూడా కాస్త అటు ఇటుగా ఆ తరహా సినిమాల మాదిరిగా ఉంటుందనే అనుమానం కొందరికి కలుగుతుంది.అసలు విషయం ఏంటంటే ఇది ఒక ఇంగ్లీష్ మూవీ. ఇంగ్లాండ్ కు చెందిన నటుడు వివేక్ కల్రా ఈ సినిమాలో హీరో గా నటించనున్నాడు. సమంత హీరోయిన్ పాత్ర లో కనిపించబోతుంది. ఇంగ్లాండ్ కు చెందిన హీరో తన తల్లి మరియు తండ్రి మూలాల ను తెలుసుకునేందుకు ఇండియా లోని చెన్నై కి వస్తాడు. అక్కడ జరిగే సంఘటనల ఆధారంగా చెన్నై స్టోరీస్ ను రూపొందిస్తున్నారు.తమిళ యువతి పాత్రలో సమంత కనిపించబోతుంది. తల్లి చనిపోయిన తర్వాత తండ్రి కోసం వెతుకుతూ చెన్నై వచ్చిన హీరో తో తమిళ యువతి అయిన హీరోయిన్ ప్రేమలో పడుతుంది. ఆ తర్వాత పరిణామాలు ఏంటి అనేది సినిమా కథ అంటూ అంటూ సమాచారం అందుతోంది. అంతే తప్ప ఇందులో వివాదాస్పద అంశాలు ఏమీ ఉండవని తమిళ సినీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.తమిళం మరియు ఇంగ్లీష్ లో ఈ సినిమాను ఏక కాలంలో రూపొందించబోతున్నారు. హాలీవుడ్ లో ఈ సినిమా ను భారీగానే విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఎంత వరకు అది వర్కౌట్ అవుతుంది అనేది చూడాలి. సమంత ఆ మధ్య మరో ఇంగ్లీష్ సినిమా ను కూడా కమిట్ అయ్యింది. ఆ సినిమా కు సంబంధించిన సమాచారం ఏమీ లేదు. దానికంటే ముందు 'చెన్నై స్టోరీస్' మొదలై విడుదల అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# బన్నీ వాసు.. జాక్ పాట్ కొట్టేశాడు



ఇప్పుడు తెలుగు సినిమా రేంజ్ అంచెలంచెలుగా పెరుగుతోంది. దీంతో వేరే భాషలకు చెందిన ఫిల్మ్ మేకర్లు మన మార్కెట్పై ఫోకస్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఆయా పరిశ్రమల్లో హిట్టైన మూవీలను తెలుగులోకి రిలీజ్ చేస్తున్నారు. ఇప్పుడు అలా వచ్చిన సినిమానే '2018'. మలయాళంలో సెన్సేషనల్ హిట్ అయిన ఈ చిత్రాన్ని మే 26వ తేదీన గ్రాండ్గా విడుదల చేశారు.మలయాళ హిట్ మూవీ '2018' తెలుగు డబ్బింగ్ హక్కులను జీఏ2 పిక్చర్స్ ప్రొడ్యూసర్ బన్నీ వాసు దక్కించుకున్నారు. ఆయన అల్లు కాంపౌండ్కు చెందిన నిర్మాత కావడంతో గీతా ఆర్ట్స్ సంస్థకు చెందిన థియేటర్లలో ఈ సినిమాను రిలీజ్ చేశారు. అందుకు అనుగుణంగానే దీనికి తెలుగు ప్రేక్షకులు ఈ చిత్రానికి మంచి స్పందనను అందించారు. దీంతో దీనికి భారీ కలెక్షన్లు వచ్చాయి.'2018' మూవీ తెలుగులో ఐదు రోజుల్లో రూ. 6 కోట్లు వరకూ గ్రాస్తో పాటు రూ. 3 కోట్లకు పైగా షేర్ను వసూలు చేసింది. తద్వారా క్లీన్ హిట్ స్టేటస్తో పాటు లాభాలను కూడా సొంతం చేసుకుని దూసుకుపోతోంది.ఈ నేపథ్యంలో ఈ సినిమా డబ్బింగ్కు బన్నీ వాస్ కోట్ చేసిన అమౌంట్.. ఆయనకు దీని వల్ల వచ్చిన లాభాలకు సంబంధించిన కొన్ని వివరాలు తాజాగా లీక్ అయ్యాయి.ఎమోషనల్ కంటెంట్తో వచ్చిన '2018' మూవీకి సంబంధించిన తెలుగు డబ్బింగ్ హక్కులను బన్నీ వాసు రూ. 1.00 కోట్లకు కొనుగోలు చేశారట. ప్రింట్ ప్రమోషనల్ ఈవెంట్లకు మరో రూ. 50 లక్షలు వరకూ ఖర్చు చేసినట్లు తెలిసింది. అయితే ఐదు రోజుల్లోనే ఈ చిత్రం రూ. 3 కోట్లు వరకూ షేర్ రాబట్టింది. దీంతో ఆయనకు ఇప్పటికే రూ. 1.50 కోట్లు లాభాలు కూడా వచ్చాయని తెలిసింది.'2018' మూవీ ఇంకా కొన్ని రోజుల పాటు థియేటర్లలో సందడి చేయబోతుంది. అప్పటి వరకూ ఆయనకు మరో కోటి రూపాయల వరకూ లాభం వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాల వాళ్లు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా.. టివినో థామస్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని జూడే ఆంథనీ జోసెఫ్ తెరకెక్కించారు. మలయాళంలో ఈ మూవీ ఇండస్ట్రీ హిట్గా రికార్డు సాధించింది.

# సోషల్ మీడియా సంపాదనలో టాప్ హీరోయిన్లు వీళ్లే



చాలా మంది సెలబ్రిటీ లు సోషల్ మీడియాల ద్వారా భారీ ఆర్జనతో ఆశ్చర్యపరుస్తున్నారు. మిలియన్ల కొద్దీ ఫాలోవర్ల కు ప్రచార కంటెంట్ ను అందిస్తూ వ్యక్తిగత ఖాతాలలో బ్రాండ్ పబ్లిసిటీ పేరుతో భారీ మొత్తంలో అందుకుంటున్నారు .గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా 87.7 మిలియన్ ఇన్ స్టాగ్రామ్ ఫాలోవర్స్ తో పెయిడ్ పోస్ట్ కు రూ. 2 కోట్లు అందుకుంటున్నారు.దీపికా పదుకొనే (74.1 మిలియన్ ఇన్స్టాగ్రామ్ ఫాలోవర్స్) సుమారు రూ. 1-2 కోట్లు వసూలు చేస్తారు.కత్రినా కైఫ్ 72.8 మిలియన్ ఇన్స్టాగ్రామ్ ఫాలోవర్స్ తో కోటి పైగా ప్యాకేజీ అందుకుంటున్నారు. యువనటీమణుల్లో అలియా భట్ 77.4 మిలియన్ల ఇన్ స్టాగ్రామ్ ఫాలోవర్స్ తో తన పోస్ట్ ల కోసం రూ. 1.5 నుండి 2 కోట్లు వసూలు చేస్తారు.శ్రద్ధా కపూర్ (80.8 మిలియన్ ఇన్స్టాగ్రామ్ ఫాలోవర్లు) రూ. 1.5 కోట్ల ప్యాకేజీ అందుకుంటోంది.లింక్ తో కూడిన పోస్ట్ ఖరీదైనది.. అయితే సోషల్ మీడియా యాడ్ పోస్టులు ఖర్చు పరంగా పరిశీలిస్తే ఇతర మాధ్యమాల కంటే చౌకగా అందుబాటులో ఉంటాయని తాజా నివేదికలో వెల్లడైంది. అయితే సెలబ్రిటీ పేజీ బ్రాండ్ పేజీతో కలిసి పని చేయాలంటే అది అత్యంత ఖరీదైన ఒప్పందంగా మారుతుంది .ప్రజలు నటీనటులు ప్రాజెక్ట్ల గురించి.. వ్యక్తిగత జీవితాల వివరాలను చూడటానికి సోషల్ మీడియాను విరివిగా వినియోగిస్తున్నారు. ప్రియాంక చోప్రా ఇన్ స్టాగ్రామ్ లో 'సిటాడెల్' ప్రమోషన్స్ ను చేసింది. అలాగే తరచుగా సోషల్ మీడియాలో మాల్తీ - నిక్ జోనాస్ లతో అరుదైన ఫోటోలను షేర్ చేస్తుంది.దీపిక ఇన్ స్టాగ్రామ్ ఖాతా వరుస ఫోటోషూట్ లు ప్రమోషన్ ల మిశ్రమంగా ఉంది. అయితే అలియా భట్ తన వ్యక్తిగత బ్రాండ్-సినిమాల ను ప్రచారం చేయడానికి తన ఇన్ స్టా పేజీ ని చురుకుగా ఉపయోగిస్తుంది. కత్రినా కైఫ్ కి తక్కువ సోషల్ మీడియా పోస్ట్ లు ఉన్నా క్రేజ్ పరంగా పెద్దతెర పై దూసుకెళుతోంది. సామాజిక మాధ్యమాల్లో నిరంతరం ఏదో ఒక సంచలనం సృష్టిస్తూ ఊర్ఫీ జావేద్ లాంటి మోడల్ కం నటీమణులు భారీగా ప్రకటనల ను పోస్ట్ చేయడం ద్వారా పెద్ద మొత్తంలో ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు.


# నాగచైతన్య మళ్లీ ఆ దర్శకుడితోనే..



మలయాళీ హిట్ మూవీ ప్రేమమ్ తెలుగు లో రీమేక్ లో నాగ చైతన్య హీరో గా నటించిన సంగతి తెలిసిందే. కార్తికేయ లాంటి సూపర్ హిట్ తర్వాత చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం కూడా ఇదే కావడం విశేషం. ఇక ఈ మూవీ బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకోకపోయిన కమర్షియల్ సక్సెస్ అందుకుంది. తరువాత వీరిద్దరి కాంబినేషన్ లో మరల సవ్యసాచి అనే మూవీ వచ్చింది.ఈ చిత్రంలో మాధవన్ విలన్ గా నటించడం విశేషం. అయితే సినిమా బాగుందనే టాక్ వచ్చిన కమర్షియల్ సక్సెస్ అందుకోలేదు. ఇక తాజాగా చందూ మొండేటి కార్తికేయ 2తో పాన్ ఇండియా స్థాయిలో సూపర్ సక్సెస్ అందుకున్నాడు. ఈ చిత్రం ఏకంగా వనద కోట్ల కి పైగా కలెక్ట్ చేసి సంచలనం సృష్టించింది. ఇదిలా ఉంటే ఇప్పుడు చందూ మొండేటి తన నెక్స్ట్ కోసం రెడీ అవుతున్నారు.నాగచైతన్య తాజాగా కస్టడీ మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చి డిజాస్టర్ ని ఖాతాలో వేసుకున్నారు. ఈ మూవీ కమర్శియల్ గా సక్సెస్ అందుకోలేదు. కస్టడీ తో హ్యాట్రిక్ ఫ్లాప్ చితాల్ని చైతూ లిస్టులో కి వచ్చి చేరింది. ఇదిలా ఉంటే ఇప్పుడు నాగ చైతన్య చందూ మొండేటి కాంబినేషన్ లో సినిమా కి రంగం సిద్ధం అవుతోంది. ఇప్పటికే గీతా ఆర్ట్స్ 2లో నాగ చైతన్య ఒక సినిమా చేయడానికి కమిట్ అయ్యాడు.ఇక ఈ చిత్రాన్ని చందూ మొండేటి దర్శకత్వంలో చేయడానికి ప్లానింగ్ జరుగుతుందని తెలుస్తోంది. ఇప్పటికే నిర్మాత బన్నీ వాస్ చందూ మొండేటి తో సంప్రదింపులు జరుపుతున్నరంట. సరికొత్త కాన్సెప్ట్ తో ఈ సినిమాని తెరకెక్కించడానికి చందూ మొండేటి సిద్ధం అవుతున్నారు. ఇక ఈ మూవీతో సక్సెస్ అందుకొని తిరిగి బౌన్స్ బ్యాక్ అవ్వాలని అక్కినేని యువ హీరో నాగ చైతన్య కూడా చూస్తున్నారు.సవ్యసాచి సినిమా విషయంలో జరిగిన తప్పులు రిపీట్ కాకుండా ఈ సారి పక్కా పెర్ఫెక్ట్ స్క్రిప్ట్ తో మూవీని స్టార్ట్ చేసే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఇదిలా 2018 మూవీ సక్సెస్ మీట్ లో త్వరలోనే చైతూ తో చేయబోయే సినిమాకి సంబంధించి అప్డేట్ వస్తుందని క్లారిటీ ఇచ్చారు.

# ఆపరేషన్ రావణ్ పలాస హీరో మరో ప్రయోగం

ఈ మధ్య కాలంలో యంగ్ హీరోలు అందరూ కమర్షియల్ జోనర్ అంటూ వెళ్ళకుండా కచ్చితంగా సక్సెస్ అందుకునే కథలతోనే మూవీస్ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. దానికోసం కొత్తదనం ఉన్న కంటెంట్ లని పట్టుకుంటున్నారు. ఈ జాబితాలో యంగ్ హీరో రక్షిత్ అట్లూరి కూడా ఉంటాడు. లండన్ బాబులు అనే సినిమాతో హీరోగా పరిచయం అయిన రక్షిత్ రెండో సినిమాగా పలాస చేశారు.శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగిన నిజ జీవిత సంఘటన స్ఫూర్తితో ఈ సినిమాని దర్శకుడు కరుణ కుమార్ తెరకెక్కించారు. ఇదిలా ఈ మూవీ మంచి సక్సెస్ అందుకుంది. దీని తర్వాత నరకాసుర అనే మూవీ చేశాడు. ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. డిఫరెంట్ కాన్సెప్ట్ తోనే ఈ సినిమా తెరకెక్కింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఆపరేషన్ రావణ్ అంటూ కొత్త మూవీని కూడా సిద్ధం చేశాడు.తాజాగా ఈ సినిమాకి సంబంధించి టీజర్ లాంచ్ చేశారు. వెంకట్ సత్య ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇక టీజర్ స్టార్ట్ లో ఓ మహిళ చేతిని నరికిన విజువల్ చూపించారు.అలాగే సీనియర్ యాక్టర్ రాధికని రివీల్ చేశారు. అలాగే అమ్మవారి గెటప్ వేసుకొని ఉన్న ఒక మహిళని టీజర్ లో ప్రెజెంట్ చేశారు. ఆమె చుట్టూ మాస్క్ లు ధరించిన గ్యాంగ్ ని చూపించరు.మర్డర్ మిస్టరీలని చేధించే క్యారెక్టర్ లో హీరో రక్షిత్ అట్లూరిని ప్రెజెంట్ చేశారు. టీజర్ ఆద్యంతం థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో నింపేశారు. దీంతో కథలో ఏదో కొత్తదనం ఉండబోతోందని అర్థమవుతోంది. ఈ మధ్య ఈ రకమైన కథలకి డిమాండ్ పెరిగిన నేపథ్యంలో రక్షిత్ అట్లూరి కూడా అలాంటి సైకో థ్రిల్లర్ స్టోరీనే ఆపరేషన్ రావణ్ తో చేస్తున్నాడని అర్థమవుతోంది.ఈ సినిమాతో మలయాళీ యాక్టర్ సంగీర్తన టాలీవుడ్ కి పరిచయం అవుతోంది. శరవణ వాసుదేవన్ మ్యూజిక్ అందిస్తున్నారు.



## ఆత్మకూరు లో దివాకర్ మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి--- సిపిఐ

నంద్యాల మా ప్రతినిధి మే 31 విభారె న్యూస్ :- ఆత్మకూరు డివిజన్ పరిధిలో పోలీసు యంత్రాంగం సివిల్ పంచాయతీలలో జోక్యం మానుకోవాలని సీపీఐ నాయకులు సూచించారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో అనుమానాస్పదంగా దివాకర్. చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు నమ్మించడంపై అనుమానస్పదంగా ఉందని పోలీసు ఉన్నతా అధికారులు దివాకర్ ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని నంద్యాల సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో ఆత్మకూరు పట్టణంలో పోలీసులు సివిల్ పంచాయతీలో తల దూర్చి అధికార పార్టీ నాయకులు చెప్పినట్టుగా వినాలని ప్రజలపై ఒత్తిడి తెస్తూ వన్ సైడ్ తీర్పులు చేయడము దుర్మార్గమని ఇలాంటి సివిల్ పంచాయితీ చేసే పోలీసులను ఉన్నత అధికారులు సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు. సిపిఐ జిల్లా సహా కార్యదర్శి ఎన్. బాబా ఫక్రుద్దీన్. డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లాలోని, ఆత్మకూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎ బి ఎమ్ పాలెం కు చెందిన జిన్నుకుట్టి దివాకర్ అనే దలిత యువకుడు చెట్టుకు ఉరి వేసుకున్నట్లు శవమై తేలడంపై సమగ్ర విచారణ జరిపించాలని వారు కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.




# ఎమ్మెల్యే అభ్యర్థికి పోటీగా అమర్నాథ్ అడుగులు



అనంతపురం ప్రతినిధి విభారే న్యూస్ మే31 అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కి సంబందించిన 2024 ఎన్నికల బరిలో బీసీ సామాజి వర్గానికి చెందిన బి అమర్నాథ్ బరిలోకి దిగుతున్నట్లుగా ఆ పార్టీ నాయకులు తెలిపారు, అంతేకాకుండా 2019 సంవత్సరంలో కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన బి అమర్నాథ్ కి స్వయంగా పిసిసి అధ్యక్షుడైన ఎన్ రఘువీరారెడ్డి కూడా అమర్నాథ్ బరిలో ఉంటారని ఒకానొక సందర్భంలో ప్రకటించడం కూడా జరిగింది ఉరవకొండ న, అయితే పార్టీ పెద్దలు సూచన మేరకు తనకెంతో భవిష్యత్తు ఉంటుందన్న ఉద్దేశంతో ఆయనకి నచ్చ చెప్పటంతో ఎన్నికల బరిలో నుండి తప్పుకున్నారు, పి రామానాయుడు అను వ్యక్తికి అవకాశం ఇస్తే ఓసి సామాజి వర్గానికి చెందిన ఒక వ్యాపారవేత్తగా నియో జకవర్గంలోనే పెద్దదిక్కుగా ఉంటారనే ఉద్దేశంతో పి రామానాయుడు నీ ఎంపిక చేశారు, అధిష్టానం ఊహించిన విధంగా అన్ని కులాలకు సంబంధించిన నాయకులను గాని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గాని కలుపుకొని పోవటంలో ఆయన పూర్తిగా విఫల మయ్యారని ఆ పార్టీ నాయకులు బహిరంగంగా చెప్పుకుం టున్నారు, అయితే ఇది ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీ కి నష్టం వస్తుందన్న ఉద్దేశంతో బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి బి అమర్నాథ్ అయితే తమకు అనుకూలంగా ఉంటారని ముఖ్యంగా రైతుల సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని కొనియాడారు, కార్యకర్తలు నాయకుల మధ్య ఉన్న సమస్యలను ఆయన స్వయంగా చూసుకోగల నైపుణ్యం ఉన్న వ్యక్తి సమర్థుడు పలువురు రాజకీయ విశ్లేషకులు తెలిపారు, ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీసీ సామాజి వర్గానికి చెందిన వారైతే తమకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు, అంతే కాకుండా అమర్నాథ్ ఒక విద్యావేత్త అందరి సమస్యల పట్ల శ్రద్ధ వహించే చాకచక్యం కలవారని ఏ సమస్య ఉన్న అందరినీ కలుపుకుపోయే స్వభావం కలవారని అభిప్రాయపడ్డారు కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లతో ఎలాంటి విభేదాలు లేకుండా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయగలరని, ఎవరికి ఏ సమస్య ఉన్న స్వయంగా అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారని మండల కన్వీనర్లు అయినా బి ఓబులేసు యు రమేష్, శ్రీకాంత్, సమన్వయకర్త బి గోపాల్ రెడ్డి, సోనియా శీను అబ్బాస్, చెట్ల రాముడు, మురళి, బి రమేష్ తదితరుల తెలిపారు ఉరవకొండ నియోజకవర్గం లో ఏ పార్టీ అభ్యర్థులైన ఒక కమ్మ కాపు వర్గానికి చెందిన వారే ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఉండటం సబబు కాదని కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వాటిని ప్రోత్సహించదని పార్టీ నాయకులలో సీనియార్టీని గుర్తిస్తుందని వారు తెలిపారు అంతేకాకుండా ఉరవకొండ నియోజకవర్గం లో కూడేరు బెలుగుప్ప వజ్రకరూరు, విడపనకల్లు ఉరవకొండ మండలాల్లో ఎస్సీ బీసీ మైనార్టీలు అత్యధికంగా ఉన్నారని కమ్మకాప వర్గానికి చెందినవారు తక్కువ శాతం మాత్రమే ఉన్నారని అమర్నాథ్ తెలిపారు దశాబ్దాల గడిచిన అగ్రవర్ణాలకు చెందిన వారే ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా రాణిస్తున్నారని అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏమాత్రం తక్కువ కాదన్నారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బీసీలను గుర్తిస్తుందని అందులో ఎస్సీలు కూడా ఎన్నో ఏళ్ల నుంచి పార్టీకి పనిచేశారని గుర్తు చేశారు వారిని కూడా గుర్తిస్తుందని నమ్మకం తనకుందని కాంగ్రెస్ పార్టీ బీఫారం ఇవ్వని పక్షాన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొచ్చారు

## ట్రాక్టర్ల పై దాడులు ఆపాలి

### కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఓబులేష్

అనంతపురం ప్రతినిధి విభారే న్యూస్ మే 31 ట్రాక్టర్ల పై దాడులు నిర్వహిస్తున్న పోలీస్ శాఖ వారు మరియు రాయల్టీ పేరుతో వసూలు చేస్తున్న దోపిడీ ఆపాలంటూ ఉరవకొండ మండలం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బి ఓబులేసు జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీ సోనియా శీన డిమాండ్ చేశారు ఈ సందర్భంగా బుధవారం ఉరవకొండ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు విలేకరులతో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎన్నడూ కూడా ఈ విధంగా ట్రాక్టర్ల పై అనేక దాడులు నిర్వహించిన దాఖలాలు లేవన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల నుంచి అనునిత్యం రాత్రి పగలు తేడా లేకుండా ట్రాక్టర్ల పై దాడులు చేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదని అవసరమైతే అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టడానికైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు ముఖ్యంగా ఉరవకొండ రూరల్ పరిధిలోని ఇంద్రావతి నిమ్మగల్లు రాయంపల్లి తదితర గ్రామాలలో ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇళ్ల నిర్మాణం కోసం మట్టి మరియు రాళ్లు లోడ్ చేస్తుండగా ఎన్నడూ లేని విధంగా దాడులు నిర్వహిస్తూ పోతూ ఉంటే ట్రాక్టర్ యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, అంతేకాకుండా ప్రతిరోజు కూడా ఉరవకొండ పట్టణంలోని బైపాస్ కేకే పెట్రోల్ బంక్ ఎదురుగా రాయల్టీ అధికారులు అంటూ విచ్చలవిడిగా ఎంత దొరికితే అంత ఫైన్లరూపంలో వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు ఇది చాలాదన్నట్టు పోలీసులు కూడా ఇదే తీరును కొనసాగిస్తూ వస్తున్నారు. ప్రభుత్వానికి చెల్లిస్తామంటున్న అధికారులు ఇప్పటిదాకా ఎంత రుసుము ప్రభుత్వానికి అప్పజెప్పారు లెక్కలు చెప్పాలంటూ పోలీసులను ప్రశ్నించారు ఇప్పటికైనా అధికారులు స్పందించి దాడులు ఆపకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బాస్ మురళి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత..

### - జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్.



కర్నూలు మే 31 విభారె న్యూస్. 2 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు,పోలీసులు అప్రమత్తంగా ఉండాలి,బందోబస్తుకు విచ్చేసిన పోలీసులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ.వైఎస్సార్ రైతు భరోసా కార్యక్రమం సంధర్భంగా కర్నూలు జిల్లా,పత్తికొండ కు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు రానున్న నేపథ్యంలో పత్తికొండ సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసులకు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ పలు సూచనలు,సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పత్తికొండ లో ముఖ్యమంత్రి పర్యటించే రూట్, రూఫ్ - టాప్ ప్రాంతాలలో,సిఎం కాన్వాయ్,హెలిపాడ్, బహిరంగ సభ సమావేశ ప్రాంగణం,తదితర ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు ,పోలీసు జాగీలాలు,బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా భద్రత పరంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. సున్నితంగా వ్యవహరించాలన్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. చేయకూడనవి, చేయవలసిన వాటికి గురించి తెలిపారు. అనంతరం సిఎం కాన్వాయ్ రిహార్సల్స్ ను, హెలిప్యాడ్,ముఖ్యమంత్రి బహిరంగ సభ వద్ద భద్రత ఏర్పాట్ల ను జిల్లా కలెక్టర్ డా. జి. సృజన, జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఐపియస్ కలిసి పరిశీలించారు. 4 గురు అడిషనల్ ఎస్పీలు, 19 మంది డిఎస్పీలు, 57 మంది సిఐలు,119 మంది ఎస్సైలు,473 మంది ఎఎస్సైలు / హెడ్ కానిస్టేబుళ్ళు ,815 మంది కానిస్టేబుళ్ళు ,70 మంది మహిళా పోలీసులు,396 మంది హోంగార్డులు,02 సెక్షన్ల ఏ ఆర్ సిబ్బంది,02 స్పెషల్ పార్టీ బృందాలను బందోబస్తు విధులకు కేటాయించారు. జిల్లా ఎస్పీ తో పాటు సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఐపియస్, అడిషనల్ ఎస్పీలు,డిఎస్పీలు, సిఐలు,ఎస్సైలు,పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఖాళీలన్నీ భర్తీ చేయకుంటే తిరుగుబాటు తప్పదు




### జిల్లాలు ,రెవెన్యూ డివిజన్ ల విభజన తో భారీగా ఖాళీలు
### ఏపీపీఎస్సీ, గ్రూప్1,2 ఖాళీల సంఖ్య పెంచాల్సిందే
### కె శ్రీనివాసులు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు

కర్నూలు, మే 31విభారె న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపీపీఎస్సీ గ్రూప్ 1 ,2ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ చేస్తామని ప్రకటించడం జరిగింది అయితే దాదాపు గ్రూప్ 1 లో 500 గ్రూప్ 2లో 2500 పై చిలుకు ఖాళీలు ఉన్నాయని ఖాళీలు అన్నింటినీ భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్ ) జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు మాజీ జిల్లా కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం నాడు స్థానిక సి ఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ కర్నూల్ నగర ముఖ్య నాయకుల సమావేశం నగర అధ్యక్షులు బాబయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీనివాసులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన ఏపీపీఎస్సీ గ్రూప్ 2 నోటిఫికేషన్ ఒకసారి కూడా ఇవ్వలేదని గ్రూప్ 1 కు సంబంధించి తక్కువ పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చారన్నారు నాలుగు సంవత్సరాల ముందు ఉన్న ఖాళీలు , నాలుగేళ్లలో పదవీ విరమణ పొందిన వారి ఖాళీలు తోపాటు13జిల్లాలను విభజించి 26 జిల్లాలు గా 50 రెవెన్యూ డివిజన్ లను 75 గా చేశారని ఏపీపీఎస్సీ గ్రూప్ 2సంబంధించి దాదాపు 2500 పై చిలుకు గ్రూప్ 1 సంబంధించి 500కు పైచిలుకు ఖాళీలు ఉన్నాయని పూర్తిగా వాటిని భర్తీ చేయాలన్నారు ఎన్నికలలో అధికారం చేపట్టేందుకు నిరుద్యోగులకు ఖాళీగా ఉన్న రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అందుకు అనుగుణంగా ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీన జాబ్ క్యాలెండర్ ఇస్తానని నమ్మబలికిన జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగేళ్లలో నిరుద్యోగులు తీవ్ర అన్యాయం చేశారన్నారు . గ్రూప్ 2 ,1 తోపాటు ఉపాధ్యాయ అధ్యాపక ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లలో హాస్టల్లో రూమ్లలో ఉంటూ పుస్తకాల పురుగులైన నిరుద్యోగులు లక్షల్లో ఉన్నారన్నారు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగాలు 20000 ఖాళీలు ఉన్నాయని గత ఆరు నెలలుగా ఊరిస్తున్నారే తప్ప వాటిని భర్తీ చేయలేదన్నారు ఉపాధ్యాయ ఉద్యోగాలు దాదాపు 70 వేలు ఖాళీగా ఉన్నా వాటిని భర్తీ చేయకుండా విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు నగర కార్యదర్శి బిసన్న మాట్లాడుతూ గత ప్రభుత్వాలు యువతకు స్వయం ఉపాధి కోసం బ్యాంకు లింకుడు రుణాలు ఎన్ఎస్ఎఫ్డిసి పథకాల ద్వారా స్వయం ఉపాధి కోసం రుణాలు మంజూరు చేసేవాన్ని అయితే వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలవుతా ఉన్న అన్ని కులాల అభివృద్ధి కోసం 58 కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటూ కార్పొరేషన్ చైర్మన్ లు డైరెక్టర్లు ఉత్సవ విగ్రహాలుగా ప్రోటోకాల్ అనుభవిస్తున్నారు తప్ప ఒక్కరికి కూడా కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయలేని చరిత్ర ఆంధ్రప్రదేశ్ లోనే ఉందని ఉద్యోగాలన్న ఇవ్వాలి లేదా స్వయం ఉపాధి రుణాల కోసం యువత ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కలిసికట్టుగా రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడి సాధించుకుంటామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు రామచంద్రుడు, కృష్ణ, చిన్న, హుస్సేన్ భాష ,శ్రీకాంత్, బాలు, చంద్రుడు, ఖాసిం, రవి తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ స్వామి దేవస్థానం రాజగోపురం కొరకు విరాళం అందజేసిన కర్నూలు వాస్తవ్యులు.



కౌతాళం మే 31 విభారె న్యూస్.శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపురం కొరకు, ఒక్కరోజు అన్నదానం కొరకు సుంకేసుల (కర్నూలు) వాస్తవ్యులు అలువాల సోమశేఖర్ రెడ్డి కూతుళ్లు ఏ. తీర్థ సాయి, ఏ. కీర్తిక సాయి తపస్య పేర్ల పై రు. 1,00,000/- లు రాజగోపురం కొరకు, ఒక్కరోజు అన్నదానం కొరకు రు. 75,000/- విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రము,లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్,శ్రీ స్వామి వారి ఫోటోను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో మల్లయ్య స్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మద్యం సరఫరా దారులు అరెస్టు.



కర్నూలు మా ప్రతినిధి మే 31 విభారె న్యూస్ :- . ఆలూరు పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ హెచ్ .. నాయక్ బుధవారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడారు 31.05.2023 వ తేదీన తెల్లవారు జామున 04 గంటల ప్రాంతంలో అక్రమ మద్యము సరఫరాదారులపైన జరిపిన దాడులలో మొలగవల్లి గ్రామానికి చెందిన బోయ గోవిందప్ప మరియు నరసింహులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 1152 “90 ఎమ్ ఎల్ . పరిమాణము గల ఒరిజినల్ ఛాయిస్ . టెట్రా ప్యాక్కెట్స్ మరియు రెండు మోటార్ సైకిళ్ళను సీజు చేయడం జరిగిందని తెలిపారు.

# ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతున్న కల్లూరు ఎంఈఓ ని సస్పెండ్ చేయాలి

### అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
### విద్యాసంస్థల ముందు ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధం
### ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. శరత్ కుమార్, పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు కె. రమణ

కర్నూలు, మే 31విభారె న్యూస్ :కల్లూరు మండలంలో అక్రమ అడ్మిషన్లు, అధిక ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. శరత్ కుమార్, పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు కె. రమణ లు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లూరు లోని జిఎస్ఎన్ఆర్,శాంతినికేతన్, రవీంద్ర,ఠాగూర్,భాష్యం,కేశవరెడ్డి,నారాయణ, శ్రీచైతన్య లాంటి విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎలాంటి అడ్మిషన్లు నిర్వహించరాదని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ కూడా ప్రభుత్వ ఉత్తర్వులను మరియు నిబంధనలను తుంగలో తొక్కి, యథేచ్ఛగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని అన్నారు. పెద్ద హోర్డింగులు,రంగు రంగుల కరపత్రాలతో యజమాన్యాలు ఇంటింటికి వెళ్లి, విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడ్మిషన్ కు ముందు ఒక ఫీజు చెప్పి, అడ్మిషన్ తరువాత ఇంకొక ఫీజును వసూళ్ళ చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్,కార్పోరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు ప్రశ్నిస్తే,భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖాధికారి కి ఫిర్యాదు చేస్తామంటే మాకు విద్యాశాఖ అధికారుల అండ ఉందని చెబుతున్నారని అన్నారు. విద్యార్థి సంఘాలుగా ఎంఈఓ కి అనేక సార్లు వినతిపత్రాలు ఇచ్చిన వాటిని ఆసరాగా చేసుకోని విద్యాసంస్థల యాజమాన్యాల వద్ద ముడుపులు తీసుకొని వారికి వత్తాసు పలుకుతూ,మండల విద్యాశాఖాధికారి చూడనట్లు వ్యవహరించడం దారుణమని అన్నారు. రాష్ట్రం ప్రభుత్వం ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల ఆగడాలకు అడ్డుకట్ట వేసి,ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా అభివృద్ధి చేస్తామనే మాటలు నీటి మూటలు అయ్యాయని అన్నారు. కావున ఇప్పటికైనా తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి మండలంలోని ప్రైవేట్,కార్పోరేట్ విద్యాసంస్థల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, లేనిపక్షంలో మండల విద్యాశాఖాధికారి మరియు విద్యా సంస్థల ముందు ప్రత్యక్ష ఆందోళనలు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిస్వామి, నాయకులు విజయ్,రమేష్, కళ్యాణ్,పి డి ఎస్ యు నాయకులు అస్లాం భాష, నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఎస్. శరత్ కుమార్,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు,కర్నూలు.




## ఎండ జాగ్రత్తగా ఉండాలి

ఆళ్లగడ్డ విభరె న్యూస్ : ప్రస్తుతం ఉన్న ఎండలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సమాజ సేవకుడు మర్రిపల్లె అబ్దుల్ గఫార్ ఆటో యాత్ర ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. ఆళ్లగడ్డ మండలంలోని పలు గ్రామాలలో ఎండలపై ప్రత్యేకమైన జాగ్రత్తలు వహించాలని కోరుతూ ఆయన బుధవారం ఆటో యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉండడం వల్ల వృద్ధులు, పిల్లలు బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎండలు తగ్గాలని, చల్లదనం రావాలని ఆయన ఆకాంక్షించారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190